దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం



కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



దేశ చరిత్రలో ఒక ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రచార వాహనంపై ఉంచి కాలినడకన ఓట్లు అభ్యర్థిస్తున్న తొలి ముఖ్యమంత్రి విజయ్....

– చెన్నై, అక్టోబర్ 6 (వార్తాప్రభ):

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 170 | ది.7-10-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 170 | Date : 7-10-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |

## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

● స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి ● రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం ● ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం ● మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు



**అమరావతి, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు. చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

## ఫారం 6 వివాదం.. చిక్కుల్లో ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (వార్తాప్రభ):** ఫారం 6 వివాదం ముదురుతోంది. ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాలు ఏకపక్షంగా ఉంటే వాటిని రద్దు చేస్తామని తాజాగా సుప్రీం కోర్టు చేసిన హెచ్చరికలతో ఈసీ చిక్కుల్లో పడింది. ఫారం-6 సవరణలను తాము ఆమోదించలేదని, అవి చట్టవ్యతిరేకంగా ఉంటే రద్దు చేస్తామని నిన్న (సోమవారం) సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఫారం-6ను కొత్త ఓటర్ల నమోదు కోసం వినియోగిస్తారు. అయితే దీనిలో ఏకపక్షంగా సవరణలు చేశారని దేశవ్యాప్తంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఫారం 6లో.. గత ఎస్ఐఆర్‌లో తమ పేరు/ తల్లిదండ్రుల పేరు/ తాత, నానమ్మల పేరు ఉందా అన్న విషయం తెలపాలంటూ ఈసీ సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేశారంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై సుప్రీం కోర్టు ఘాటుగా స్పందించింది. ఆ సవరణలను తాము ఆమోదించలేదని స్పష్టం చేసింది.

**ఫారం-6ను మార్చలేదు..** మరోవైపు ఫారం-6 ఎలాంటి సవరణలూ చేయలేదని ఎన్నికల సంఘం కోర్టులో వాదించింది. తాము అదనంగా ఒక డిక్లరేషన్‌ను సమర్పించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పింది. పైగా ఈ మార్పులను బిహార్ 'సర్'పై ఇచ్చిన మే నెల తీర్పులో సుప్రీం కోర్టు కూడా సమర్థించిందని తెలిపింది.

**ఈసీఐ పోర్టల్‌లో అదనపు డిక్లరేషన్ తప్పనిసరి..** కాగా.. ఈసీఐ అధికారిక పోర్టల్‌లో ఫారం-6కు దరఖాస్తు చేసుకోవాలంటే ఈ అదనపు డిక్లరేషన్ తప్పనిసరిగా జతచేయాలి. ఇందుకోసం ఆ పోర్టల్‌లో 'ఫిల్ ఫారం-6', 'ఫిల్ డిక్లరేషన్' అని రెండు ఆప్షన్లు ఉంటాయి. ఇప్పుడు దీనిపై వివాదం రాజుకోవడంతో డిక్లరేషన్ ఆప్షన్‌ను ఈసీ తొలగించింది.

## నెలకు రూ.2 వేల కోట్ల విలువైన రాజధాని పనులు చేయాలి..

● సీఎం చంద్రబాబు నాయుడు సూచన

● కేంద్రంతో సమన్వయం చేసుకుని ఔటర్ రింగ్ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతి లో నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు జరిగేలా ప్రణాళికతో పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాజ ధాని అమరావతి పనులపై క్యాంపు కార్యాలయంలో మంగ ళవారం అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో సీఎం నెలవారీ సమీక్ష నిర్వహించారు. రాజధాని పరిధిలో చేపట్టిన 152 ప్రాజెక్టుల్లో 41 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని మంత్రి నారాయణ తెలిపారు. పనుల పరోగతిని, ఆయా ప్రాజెక్టుల స్థితిగతులను అధికారులు వివరించారు. గడిచిన నెలలో రాజధానిలో రూ.1,345 కోట్ల విలువైన పనులు చేసినట్టు చెప్పారు. వీటిని రూ.2 వేల కోట్లకు తీసుకువెళ్లాలని సీఎం అన్నారు. రాజధాని నిర్మాణంతో పాటు... ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును పట్టాలెక్కించాలన్నారు. దీని కోసం కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాజధాని పనుల్లో ఎక్కడా అశ్రద్ధ, నిర్లక్ష్యం లేకుండా వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని చెప్పారు. ఐకానిక్ భవనాల నిర్మాణాల విషయంలో ఎక్కడా పనులు ఆలస్యం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సచివాలయ టవర్లు, అసెంబ్లీ భవనం ఐకానిక్‌గా ఉండాలన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తరహాలోనే నిర్మాణ రంగంలోని వారికి ఆధునిక నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధుల హాజరయ్యారు.

## తమిళనాడు సి.ఎం. సి. జోసెఫ్ విజయ్‌ను కలిసిన విజయవాడ ఉత్సవ్ ప్రతినిధి బృందం

● తమిళనాడు సీఎం సి. జోసెఫ్ విజయ్‌కు విజయవాడ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం



**చెన్నై, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** విజయవాడ ఉత్సవ్ 2.0కు మరియు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని సీఎం సి. జోసెఫ్ విజయ్‌కు విజయవాడ ఉత్సవ్ ప్రతినిధి బృందం ఆహ్వానం పలికింది. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జీఎం హరీష్ బాలయోగితో కలిసి సీఎం విజయ్‌ను విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కలిశారు. శ్రీ కనకదుర్గమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు విజయవాడ సంస్కృతి, వారసత్వాన్ని ఆస్వాదించాలని వారు సీఎం విజయను కోరారు విజయవాడ ఉత్సవ్ 2.0కు తమిళనాడు సీఎం రాక కోసం ఎదురుచూస్తున్నామని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రికి తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం న్యాయ పోరాటం

● ఢిల్లీ ఏపీ భవన్‌లో మంత్రుల సంయుక్త మీడియా సమావేశం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని స్పష్టం చేస్తూ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు రాష్ట్ర మంత్రులు --- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ --- న్యూఢిల్లీలోని ఏపీ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు.

**సుప్రీంకోర్టు ద్వారా న్యాయం సాధించేందుకు ప్రభుత్వం పోరాటం:కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు..** సుప్రీంకోర్టు ద్వారా న్యాయం సాధించేందుకు ప్రభుత్వం పోరాటం చేస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని అధిగమించేందుకు తగిన ఎంపైరికల్ డేటాతో సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా అధ్యయనం చేసి, వాటి ఆధారంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బీసీల మీద కొందరికి ఉన్న రాజకీయ, వ్యక్తిగత కక్ష కారణంగానే వారికి దక్కాల్సిన అవకాశాలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించడం, వారికి రాజకీయంగా, సామాజికంగా ఎప్పుడూ అన్యాయం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన సిద్ధాంతమని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు సక్రమంగా అమలులోకి వస్తే సుమారు 16,800 పోస్టులు బీసీలకు దక్కుతాయని ఆయన తెలిపారు. పంచాయతీ సర్పంచ్‌ల నుంచి మొదలుకుని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, మేయర్లుగా ఎదిగి, భవిష్యత్తులో చట్టసభలకు, అసెంబ్లీలు, పార్లమెంట్‌కు వెళ్లే గొప్ప అవకాశాలు వీరికి లభిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**బలహీన వర్గాల రిజర్వేషన్లపై రాజీలేని పోరాటం:రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు..** బలహీన వర్గాల రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు, తదుపరి న్యాయ పోరాట వ్యూహాలపై చర్చించేందుకు ముగ్గురు మంత్రుల బృందం ఢిల్లీకి రావడం జరిగిందని తెలిపారు ఢిల్లీలో సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్లతో సమావేశమైన మంత్రుల బృందం, న్యాయ నిపుణుల సలహాలు, సుప్రీంకోర్టు తీర్పులు వివిధ కమిషన్‌ల రిపోర్టుల ఆధారంగా భవిష్యత్తు విధివిధానాలపై ప్రముఖ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, దేవదత్ కామత్ చర్చించినట్లు ఆయన వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సుదీర్ఘకాలం పాటు బలహీన వర్గాలను కేవలం ఓట్ల యంత్రాలుగానే చూశారని, ఆ పరిస్థితులను మార్చడానికి స్వర్గీయ ఎన్.టి. రామారావు ఆ వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించారని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం పెంచేందుకు 1987లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తొలిసారిగా స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు కల్పించగా, ఆ తర్వాత 1995లో చంద్రబాబు నాయుడు దానిని 34 శాతానికి పెంచారని ఆయన వివరించారు. అయితే గత ప్రభుత్వం ఎలాంటి చట్ట సవరణ చేయకుండా, కనీసం సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా బలహీన వర్గాల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. . బలహీన వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం, ఏ పరిస్థితుల్లోనైనా 34 శాతం రిజర్వేషన్లు దక్కేలా చివరి నిమిషం వరకు న్యాయపోరాటం చేస్తామని, ఇందుకోసం సుప్రీంకోర్టులో తగిన కేసులు వేసి నిపుణుల సలహాలతో ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

**బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి..** రాష్ట్రంలో బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించడంతో పాటు, వారికి రాజకీయ, ప్రజాస్వామ్య సాధికారత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బలహీన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు సాధించాలనే పట్టుదలతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు కేవలం ఏదో రిజర్వేషన్ ఇవ్వాలనే కాకుండా, రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 34 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించారని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర శాసనసభకు ఉన్న అధికారాలు, 243డి, 243టి సెక్షన్ల ప్రకారం బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు. స్థానిక సంస్థల్లోనూ బలహీన వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం దక్కాలనే ఉద్దేశంతోనే ఈ ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

### ప్రకటన

**మహారాజశ్రీ మోటారు ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్ -కమ్- 8వ అదనపు జిల్లా న్యాయస్థానము, విజయవాడ.**

M.V.O.P. 287/2024

Between:

Ummadi Suresh Babu

-------Petitioner

A N D

Veduru Rama Krishna Reddy 3 others

-------Respondents

**మూడవ ప్రతివాది**

Choppara Boyaju S/o. not Known to the petitioner, Hindu, Aged about 35 years, Resident of D.No. 4-34, Reddy Street, Velvadam Village, Mylavaram Mandal, NTR District. (Insured of the crime vehicle bearing registered No. AP 16 AP 2244)

పై నెంబర్ లో మీరు 3 వ ప్రతివాది ది. 14-10-2026 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించెదరు.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)**

**వాయిదా: 14-10-2026**

ఇట్లు :

**తుమ్మల వెంకట దాస్**

పిటిషనర్ తరుపు న్యాయవాది,
విజయవాడ.

సెల్ : 9494141919.
9581293777.

### ప్రకటన

**మహారాజశ్రీ మోటారు ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్ -కమ్- 8వ అదనపు జిల్లా న్యాయస్థానము, విజయవాడ.**

M.V.O.P.46/2025

Between:

Shaik Shafina Begum and 3 Others -------Petitioners

A N D

K. Ayyapan and 2 Others

-------Respondents

**మొదటి ప్రతివాది**

Ayyappan K, S/o. Kaliya Perumal, Hindu, aged about 34 years, C/o. S. Senthil, 2/57, West Street, Ambayeepalayam, Patihrampudur, Sendammangalam, Nammakkal, Tamilnadu State - 637021. (Driver of the crime vehicle bearing Registered No. TN 88D 8329)

పై నెంబర్ లో మీరు 1 వ ప్రతివాది ది. 27-10-2026 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించెదరు.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)**

**వాయిదా: 27-10-2026**

ఇట్లు :

**తుమ్మల వెంకట దాస్**

పిటిషనర్ తరుపు న్యాయవాది,
విజయవాడ.

సెల్ : 9494141919.
9581293777.

### CHANGE OF NAME

I, **MANNE SAROJINI (Old Name), D/o. Manni Gopi,** R/o. Door No.42-55-19, Ganganamma Gudi Center, Ajithsingh Nagar, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **MANNI GAYITHRI DEVI (New Name), D/o. Manni Gopi.** Hereafter my name is known as **MANNI GAYITHRI DEVI (New Name), D/o. Manni Gopi.**

## అనధికార నిర్మాణాలపై కొనసాగుతున్న ఎన్ఫోర్స్మెంట్ చర్యలు

● 15 అనధికార నిర్మాణాలను కూలగొట్టిన అధికారులు







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగుతున్నాయి. మూడు జోన్లలో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి 15 అనధికార నిర్మాణాలను గుర్తించి, వాటిని కూల్చివేశారు. మరో నిర్మాణానికి నోటీసు జారీ చేశారు. జోన్‌ల వారీగా శేరిలింగంపల్లి జోన్‌లో 5, కూకట్‌పల్లి జోన్‌లో 4, కుత్బుల్లాపూర్ జోన్‌లో 6 నిర్మాణాలను కూల్చివేశారు. నిర్మాణ అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## అధైర్యపడొద్దు.... వచ్చేది జగన్ ప్రభుత్వమే

● స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు ముందుకు రండి... భయపడొద్దు ● జగనన్నకు ఓటు వేసేందుకు జనం సిద్ధంగా ఉన్నారు ● పార్టీ అండగా ఉంటుంది...పోరాడితే పోయేది ఏమీలేదు ● వైసీపీ మండల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేష్



**జి.కొండూరు ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** అధైర్య పడొద్దు వచ్చేది జగన్ ప్రభుత్వమేననీ, స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు భయపడకుండా ముందుకు రావాలని మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ ఆ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మాజీ ఎంపిటిసి వేములకొండ సాంబశివరావు నివాస గృహంలో మంగళవారం సాయంత్రం వైసీపీ మండల అధ్యక్షుడు జడ రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన జోగి రమేష్ మాట్లాడు తూ జగనన్నకు ఓటు వేసేందుకు జనం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు భయపడొద్ద ని, పార్టీ అండగా ఉంటుందని, పోరాడితే పోయేదేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే వైసిపి గెలుస్తుందని కొన్ని సర్వేలు చెబుతున్నాయని పేర్కొన్నారు. జి.కొండూరు మండలంలో ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలతో పాటు అన్ని ఎంపిటిసి స్థానాలను గెలుచుకోవాలని, అందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని సూచించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని చంద్రబాబు ఊరురా బెల్ట్ షాపులు మాత్రం పదుల సంఖ్యలో ఉన్నా యని ఆరోపించారు. ఈ రెండున్నర సంవత్సరా లలో ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదని, ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి రైతును రాజును చేస్తే జగన్మోహన్ రెడ్డి రైతును రారాజును చేశాడని గుర్తు చేశారు. రైతులను, అక్కా చెల్లెమ్మలను, డ్వాక్రా మహిళ లను మోసం చేయడమే కాకుండా కాలేజీలలో పిల్లల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడంలేదని, కార్పొరేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం చేయకపోవడం వల్ల కొన్ని వందల మంది చనిపోతున్నారని ఆరోపించారు. కొత్తగా పెన్షన్ల కోసం 13 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే సత్తా కూడా ఈ ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. నన్ను ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారు. అయినా నేను భయపడలేదు. జగనన్నకు నేనున్నాను నాకు మీరు ఉన్నారు మనమందరం కలిసి ఈ మండలాన్ని గెలిపించుకొని జగనన్నకు గిఫ్టుగా ఇద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చా రు. మండలంలోని 22 పంచాయతీలు సర్పంచ్ స్థానాలు 16 ఎంపీటీసీ స్థానాలను అన్నిటిని గెలిపించుకునేందుకు పార్టీ నాయకులు చిత్తశుద్ధి తో పనిచేయాలని జోగి రమేష్ కోరారు. ఇప్పటికే జనం చంద్రబాబు పాలనను జగన్ పాలనను బేరీజు చేసుకుంటున్నారని, జగన్ ప్రభుత్వంలో అకౌంట్లో ఎంత పడ్డాయి, చంద్రబాబు పాలనలో అకౌంట్లో ఎంత పడ్డాయి అని చర్చించుకొని చివరికి ఎంత మోసపోయామో అని అనుకుంటు న్నారని తెలిపారు. జనం వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఎవరు వెనకడుగు వేయొద్దని అన్నారు. ఇప్పుడు పార్టీ ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తుందని తెలిపారు. చంద్రబాబు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెళ్లారని, హైకోర్టు కొట్టేసిన ప్పటికీ సుప్రీంకోర్టు లో కూడా చెల్లదని తెలిసి కూడా వెళ్లారంటే బీసీలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. దిగజారుడు రాజకీయా లు చేస్తున్నారని, మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# అంగన్‌వాడీ నిర్వహణలో ఆదర్శం.. రజినికి రాష్ట్ర పురస్కారం..

• పిల్లల పోషణపై ప్రత్యేక శ్రద్ధ..



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కానుమోలు సెక్టార్, పెరికీడు అంగన్‌వాడీ-3 కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న గొట్టాపు రజినికి రాష్ట్ర స్థాయి బెస్ట్ అంగన్‌వాడీ టీచర్ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రజినిని ఘనంగా సన్మానించారు. గన్నవరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ప్రార్థనా మందిరంలో సోమవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ శాస్త్రీమాస్-2026 రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారు లకు పోషకాహారం సక్రమంగా అందించడం, ప్రీస్కూల్ కార్యక్రమాల సమాచారాన్ని తల్లుల ఫోన్లకు చేరవేయడం, పోషణ వాటికలో ఆకుకూరలు, కూరగాయలు పెంచి వాటితో చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, నవచేతన స్క్రీనింగ్ నిర్వహించడం, లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలను సమర్థంగా అందించడంలో రజిని చూపిన ప్రతిభను గుర్తించి ఈ పురస్కారం అందించారు. ఇటీవల కృష్ణాజిల్లా కలెక్టర్ రజిని పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ. సూర్యకుమారి, శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ బి. సుజాతరాణి, జాయింట్ డైరెక్టర్ కే. ప్రవీణ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ ఎస్. సునంది, ఐసీడీఎస్ పీడీ ఐ. విమలతో పాటు అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

# గమనించిన వెంటనే స్పందన.. వంతెనకు కొత్త గోడలు





**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం పరిధిలోని ఎన్‌హెచ్--216హెచ్ మచిలీపట్నం--నూజివీడు--కల్లూరు (ఎంఎన్‌కే) రహదారిపై పెరికీడు కాలువ వంతెన వద్ద విరిగిపోయిన సైడ్ గోడల పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పెరికీడు కాలువ వంతెన మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో గోడలు దెబ్బతిని ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ గమనించారు. వెంటనే సంబంధిత ఎన్‌హెచ్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, గోడల పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో అధికారులు స్పందించి సోమవారం పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభమైన నేపథ్యంలో గరికిపాటి శివశంకర్ అక్కడికి వెళ్లి పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. వంతెన సైడ్ గోడల పునర్నిర్మాణంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ప్రమాద భయం తగ్గడంతో పాటు రహదారి భద్రత మెరుగుపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటిపై సౌర విద్యుత్.. ఉచితంగా కరెంట్!

• 3 కిలో వాట్ల వరకు రూ.78 వేల సబ్సిడీ

• సోలార్‌తో విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవచ్చు




**ఆగిరిపల్లి,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** గృహ వినియోగదారులు సౌర విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం--సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. మంగళవారం ఆగిరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సేవా సేతు అభియాన్‌లో సోలార్ విద్యుత్ పథకంపై అవగాహన కల్పించారు. నూజివీడు డీఈ బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. 1 కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు కేంద్ర సబ్సిడీ అందుతుందని తెలిపారు. ఆగిరిపల్లి ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సోలార్ విద్యుత్‌తో ఇంటి అవసరాలు తీర్చుకోవడంతో పాటు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్‌ను నెట్ మీటరింగ్ ద్వారా గ్రిడ్‌కు అందించే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన వినియోగదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నెక్కలం ఏఈ రామారావు, టీడీపీ నాయకుడు మాదల సత్యకుమార్, శ్రీనివాసరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ దాసరి రాంబాబు, లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సౌర విద్యుత్.. విద్యుత్ బిల్లులకు ఉపశమనం

• 'విద్యుత్ సేవా సేతు' కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక గాంధీ సెంటర్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'విద్యుత్ సేవా సేతు' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విద్యుత్ శాఖ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించడం ఈ సేవా సేతు కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు వివరించారు.అర్హత కలిగిన గృహ వినియోగదారులకు సబ్సిడీ, దరఖాస్తు విధానం, నెట్ మీటరింగ్, సోలార్ ప్లాంట్ ఏర్పాటు తదితర అంశాలపై ఒకే వేదికగా సమాచారం అందించేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేస్తోందని తెలిపారు. ఇంటి పైకప్పుపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో పాటు బ్యాంకు రుణాలు, సాంకేతిక మార్గదర్శకాలు, సోలార్ వెండర్ల సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజలకు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అధికారులు తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో సేవా సేతు అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.ప్రజలకు నేరుగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ ప్రజలు సేవా సేతు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సోలార్ విద్యుత్ ప్రయోజనాలను పొందాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రకృతి కరుణించాలి

-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష





**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రకృతి కరుణించి మేఘాలు వర్షించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. మంగళవారం మోపిదేవి మండలం పెద్దకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసి దక్షిణ కాశీగా భాసిల్లుతున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరుణ అనుగ్రహం కోసం వరుణ జపం, వరుణ హోమం లను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకళ్యాణార్థం వరుణ దేవుని అనుగ్రహం కోసం స్వామివారి మూలవిరాట్టుకు సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. క్రతువులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాల్గొని వరుణుని కరుణ కోసం ద్రవ్యాలను సమర్పించారు. దేవస్థానంలో శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు.

**డిప్యూటీ కమిషనరుకు ఎమ్మెల్యే సత్కారం..** మోపిదేవి పుణ్యక్షేత్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకోవటం అభినందనీయం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కృష్ణాజిల్లా - 2026 ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం పెదకళ్లేపల్లి దేవస్థాన ప్రాంగణంలో ఆయనను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మోపిదేవి దేవస్థానం దినదినాభివృద్ధి సాధిస్తున్న నేపథ్యంలో దేవస్థానానికి వస్తున్న వేలాది భక్తులకు స్వచ్ఛమైన వాతావరణం, పరిసరాలు ఏర్పాటు చేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనభాగ్యం కలిగించి ప్రభుత్వం ద్వారా అవార్డు అందుకోవటం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంఎల్ఏ వెంట పలువురు స్థానిక కూటమి శ్రేణులు ఉన్నారు.

# నూజివీడు ఫోటోగ్రాఫర్ దిలీప్ కుమార్‌కు భారత్ కళా పురస్కార్

-వరుసగా రెండో ఏడాది 'బెస్ట్ క్యాండిడ్ ఫోటోగ్రాఫర్' అవార్డు



**నూజివీడు,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఫోటోగ్రఫీ రంగంలో నూజివీడుకు చెందిన దిలీప్ కుమార్ తనదైన గుర్తింపును సాధిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా ఫోటోగ్రఫీ సేవలు అందిస్తున్న ఆయనకు భారత్ కళా పురస్కారం--2026లో 'బెస్ట్ క్యాండిడ్ ఫోటోగ్రాఫర్' అవార్డు లభించింది. వరుసగా రెండో ఏడాది ఇదే అవార్డును అందుకోవడం విశేషం. దిలీప్ కుమార్ ఫోటోగ్రఫీ అండ్ మీడియా కమ్యూనికేషన్‌లో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (ఎంఎఫ్ఏ) పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీ, ముంబై నగరాల్లో ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్లతో కలిసి పనిచేసి విలువైన అనుభవాన్ని సంపాదించారు. మ్యాగజైన్లు, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు, ప్రకటన సంస్థలతో కలిసి కూడా ఆయన పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని 'ఫ్యాబ్ వెడ్డింగ్ స్టోరీస్' ద్వారా భారీ స్థాయి వివాహాలు, ప్రీమియం వెడ్డింగ్ ఈవెంట్లను చిత్రీకరిస్తున్నారు. వివాహ వేడుకల్లో సహజమైన భావోద్వేగాలు, ప్రత్యేక సందర్భాలను అందంగా క్యాండిడ్ ఫోటోగ్రఫీ రూపంలో బంధించడంలో ఆయన ప్రత్యేకతను సాధించారు. తాను సంపాదించిన అనుభవం, నైపుణ్యాలను స్వస్థలమైన నూజివీడుతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం తన లక్ష్యమని దిలీప్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా కైకలూరు, గుడివాడ, తిరువూరు, మైలవరం తదితర ప్రాంతాల్లోని వివాహాలు, ప్రత్యేక కార్యక్రమాలకు నాణ్యమైన ఫోటోగ్రఫీ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. వరుసగా రెండో ఏడాది ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోవడం పట్ల నూజివీడు ప్రాంతానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# తిరువూరు మున్సిపాలిటీకి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అవార్డు

• కమిషనర్ కే. మనోజ కృషి, పట్టుదలకు దక్కిన గుర్తింపు

**తిరువూరు,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపాలిటీకి 2026 స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అవార్డు దక్కడం వెనుక మున్సిపల్ కమిషనర్ కే. మనోజతో పాటు మున్సిపల్ సిబ్బంది చేసిన కృషి కీలకంగా నిలిచింది. మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా కమిషనర్ మనోజ తీసుకున్న చర్యలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. గతంలో ఇదే మున్సిపాలిటీలో అధికారిగా పనిచేసిన అనుభవం ఉండటంతో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కమిషనర్ మనోజకు మంచి పరిచయం ఉంది. మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ అనుభవాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం ఐదు గంటలకే సిబ్బందిని వెంటబెట్టుకుని వార్డుల్లో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నారు. ఏ వార్డులో ఎక్కడ సమస్య ఉంది? పారిశుధ్య లోపాలు ఎక్కడ ఉన్నాయి? ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిస్థితులు ఏమిటి? అనే అంశాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత సిబ్బందితో వెంటనే చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. "ఈ మున్సిపాలిటీ మనది.. మన అందరిదీ. దీనిని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత" అనే సందేశాన్ని ప్రజలకు, మున్సిపల్ సిబ్బందికి నిరంతరం గుర్తుచేస్తూ పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. సిబ్బందితో మమేకమై వారి పనితీరును పాటు, మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్



కార్యక్రమంలో భాగంగా తిరువూరు మున్సిపాలిటీ సాధించిన ఈ గుర్తింపు కమిషనర్ మనోజ పట్టుదలకు, మున్సిపల్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది 2026 స్వచ్ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ఎమ్మెల్సీ వల్ల రామయ్య చేతులమీదుగా కమిషనర్ మనోజ స్వీకరించారు తిరువూరు మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఆమె చేసిన కృషి పట్టుదలపై స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు అభినందనలు వ్యక్తపరుస్తున్నారు ఈ అవార్డు ఒకరి విజయమే కాకుండా మున్సిపల్ సిబ్బంది సమిష్టి కృషికి ప్రజల భాగస్వామ్యానికి దక్కిన గుర్తింపుగా నిలిచిందని పలువురు వ్యక్తులు పేర్కొంటున్నారు

# కొకనారాయణ పాలెం లో బీటీ రోడ్డుకు శంఖు స్థాపన చేసిన కాగిత



**పెడన,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని కొకనారాయణపాలెం గ్రామంలో రూ.1.33 కోట్ల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఈరోజు శంకుస్థాపన కార్యక్రమాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నిర్వహించారు. ఎస్ ఎ ఎస్ సి ఐ నిధుల ద్వారా రూ.1.33 కోట్లతో చేపట్టనున్న ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే కొకనారాయణపాలెం గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీంతో పరిసర గ్రామాల మధ్య రాకపోకలు అనుసంధానం మరింత మెరుగుపడనున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టడంపై సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కాగిత కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులుగోపి నాగబాబు పోతన స్వామినాయుడు కూనప రెడ్డి పెద్దిరాజు అన్నం హరి రామ కృష్ణ పార్టీ కార్యకర్తలుఅధికారులు గ్రామస్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీసవేతనాలు చెల్లించాలి

• గాంధీ సెంటర్ నుండి ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చిన ఆశ వర్కర్లు



**నందిగామ ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఆశా వర్కర్ల కనీస వేతనాలు చెల్లించాలని,వేతనాలు పెంచి ఏడు సంవత్సరాలు పైగా అయిందని పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే గోపాల్, కంచికచర్ల మండలం నాయకులు గోపినాయక్ అన్నారు. మంగళవారం స్థానిక గాంధీ సెంటర్ నుంచి ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించారు.వారు అందించిన వినతిపత్రంలో అంగన్వాడీలకు అమలవుతున్న అన్ని రకాల శెలవులు (వేసవి శెలవులు మినహా) ఆశావర్కర్లకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం చెల్లించే రూ.10 వేలలో నెలలో పిహెచ్సిలకు మరియు ఆసుపత్రులకు వెళ్ళడానికి రూ.3 నుండి 4 వేలు ఖర్చులవుతున్నాయి. సంబంధంలేని పనులు చేయించడం, అధిక జనాభాలో పనిచేయటం వలన ఆశావర్కర్స్ తీవ్ర పని ఒత్తిడికి గురై అనారోగ్యం పాలౌతున్నారు.కావున ఆశావర్కర్స్ సమస్యలు సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని వినతి పత్రంలో వారు డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవం



**తిరువూరు,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** తిరువూరు మండలంఎర్రమాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ర్యాలీగా వెళ్లి శిలా ఫలకానీ ఆవిష్కరించి పూజా కార్యక్రమాల అనంతరం క్లినిక్‌ను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చిన వైద్య సేవలను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్యం సకాలంలో అందించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు, ఆరోగ్య సలహాలు అందేలా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా ఎర్రమాడు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఒక్క రోజులో సీఎం సహాయ నిధి నుండి రూ.2 లక్షల మంజూరు చేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



**కిర్లంపూడి,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం సోమవారం గ్రామానికి చెందిన అడపా పెద్దకాపు కుమార్తె అడబాల నూకరత్నంకు బ్రెయిన్ కు అత్యవసరంగా సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాలయంతో మాట్లాడి బ్రెయిన్ సర్జరీ నిమిత్తం రూ.3 లక్షల ఎల్ ఓ సి చెక్కును ఒక్క రోజులోనే మంజూరు చేయించారు. మంగళవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు చేతుల మీదుగా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే నెహ్రూకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం టిడిపి యువనేత జంపన రవి వర్మ , సోమవారం నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల కోటి,గ్రామ టిడిపి అధ్యక్షులు మంచి కంటి శ్రీను,కంచుమర్తి నాని,సిరిపిరెడ్డి రాజేష్, జనసేన నాయకులు ఏనుగుపల్లి శ్రీను, సోమవారం జ్యోతుల నెహ్రూ యువసేన యూత్ సభ్యులు తదిబుూ పాల్గొన్నారు.

# ఉజ్వల యోజన పథకం కింద 25 లక్షల కొత్త గ్యాస్ కనెక్షన్లు

-మండల బిజెపి అధ్యక్షురాలు కల్లూరి శ్రీ వాణి వెల్లడి





**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** దేశం లోని అర్హత కలిగిన మహిళలకు వంట గ్యాస్ సౌకర్యం మరింత చేరువ చేసేందుకు కేంద్రం ప్రభుత్వం ఉజ్వల యోజన కింద మరో 25 లక్షల కొత్త కనెక్షన్లు ఇవ్వనుందని పెనుగంచిప్రోలు మండల బిజెపి అధ్యక్షురాలు కల్లూరి శ్రీ వాణి తెలిపారు. 2016లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా 9.6 కోట్ల కనెక్షన్లు కేంద్ర ప్రభుత్వం అందించిందని, లబ్ధిదారులకు రూ.300 సబ్సిడీతో పాటు ఉచిత గ్యాస్ స్టవ్, సిలిండర్ అందిస్తున్నారు.ఈ ఉజ్వల పథకం కింద ప్రయోజనం పొందాలంటే మహిళలకి రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్ అవసరమని ఆమె తెలిపారు..

# చిన్న కంజర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పఠాన్ చెరు, అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పఠాన్ చెరు ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రేషన్ కార్డులు, చిన్న కంజర్లలో ఇంద్రేశం మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్, 18వ వార్డు భూపాల్ గౌడ్, ఆధ్వర్యంలో చిన్న కంచర్లలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం మీడియా సమావేశం లో కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. మన గ్రామంలో గత ప్రభుత్వంలో అర్హత ఉన్న కార్డు రాలేని పరిస్థితి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామంలో పాత రేషన్ కార్డులతో పాటు,కొత్తగా 63 మందికి లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిల్ ఆర్ కృష్ణ, రామచంద్రారెడ్డి, నాగభూషణం, డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని ఆదర్శంగా తీసుకుని జీవితములో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-బిజెపి డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ పిలుపు**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 6 (వార్తాప్రభ):**భారతదేశ విద్యార్థులు, యువత ప్రధాని నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని బీజేపీ హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ పిలుపునిచ్చారు.?'బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్ – 2026' కార్యక్రమంలో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ 25 వసంతాల ప్రజాసేవను పురస్కరించుకుని హఫీజ్‌పేట్ అంబేడ్కర్ నగర్ పాఠశాలలో "నా కలలోని భారత్" అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు.?ఈ సందర్భంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి మాణిక్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారని, స్వయంసేవక్‌గా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా నిరంతరం దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు విజేందర్ సింగ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆళ్ల వరప్రసాద్, పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, హఫీజ్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, నాయకులు అఖిల్ యాదవ్, రాజశేఖర్, కిరణ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయండి.

**కమిషనర్ కోరిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 6 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిసి వినతిపత్రం అందజేశారు.తారానగర్ ప్రధాన రహదారి విస్తరణను చిరు వ్యాపారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 100 అడుగుల నుంచి 80 అడుగులకు కుదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.గుల్మోహార్ పార్క్ నుంచి విద్యానికేతన్ మోడల్ స్కూల్ వరకు నిర్మించనున్న వంతెన రహదారి వెడల్పును 120 అడుగుల నుంచి 100 అడుగులకు కుదించాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.అనంతరం ఈ నెల 10న నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.ఆర్. పవన్‌కుమార్, సభ్యులు కమిషనర్‌ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డర ఓబన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్.



**జవహర్ నగర్, అక్టోబర్ 6(వార్తా ప్రభ):**కీసర సర్కిల్‌జవహర్ నగర్ డివిజన్ చెన్నాపురం లో వడ్డర ఓబన్న వర్ధంతి కార్యక్రమానికి మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంత గాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, వడ్డర వెంకటేష్, డి ఎస్ ఎస్ వెంకటేష్, గజ్వేల్ శంకర్, వీర్ల బుజంగం, విజయరాయ్, మల్లేశం, రాము, రాజు యాదవ్, బిట్టు, వడ్డర కుల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం ధరలకు రెక్కలు.. సామాన్యుడికి షాక్!

- రూ.60 నుంచి రూ.100 వరకు పెరిగే అవకాశం?
- ధరల పెంపుతో నడ్డి విరుస్తున్న వ్యాపారులు?
- అనుమతులపై అనుమానాలు.. నిబంధనలు గాలికి?
- తనిఖీలు శూన్యం.. దర్జాగా సాగుతున్న వ్యాపారం!
- సంబంధిత శాఖ తీరుపై ప్రజల ఆగ్రహం
- నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై అధికారుల దృష్టి ఏది?




**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్‌లో బియ్యం ధరల పెరుగుదలపై సామాన్యుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల భారంతో సతమతమవుతున్న ప్రజలకు బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్న ప్రచారం కలవరపెడుతోంది. బియ్యం రకాన్ని బట్టి కిలో ధర రూ.60 నుంచి రూ.100 వరకు చేరే అవకాశం ఉందన్న చర్చ మార్కెట్‌లో వినిపిస్తోంది.

**వ్యాపారం దర్జా.. ధరలపై నియంత్రణ ఏది?**కొన్ని వ్యాపార సంస్థల్లో బియ్యం విక్రయాలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధరల నిర్ణయం, బిల్లుల జారీ, నిల్వలు, విక్రయ నిబంధనలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ధరల భారం మాత్రం సామాన్య వినియోగదారుడిపైనే పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అనుమతులు ఉన్నాయా.. నిబంధనలు పాటిస్తున్నారా?**బియ్యం వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే వ్యాపారం సాగుతోందా? అన్నదానిపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

**తనిఖీలు శూన్యమా.. వ్యాపారం ఘనం?**అధికారుల తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయా? మార్కెట్‌లో వాస్తవంగా తనిఖీలు జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధిక ధరలకు విక్రయాలు, అక్రమ నిల్వలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉంటే వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

**సామాన్యుడినడ్డివిరుస్తున్న ధరలు!**రోజువారీ కూలీ కుటుంబాల నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు బియ్యం ప్రతి ఇంటికీ నిత్యావసరం. ధరలు మరింత పెరిగితే నెలవారీ కుటుంబ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలను అదుపులో ఉంచేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**అధికారులు మేల్కొనాలి.. సమగ్ర తనిఖీలు చేయాలి** బియ్యం ధరల పెరుగుదలపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాపార సంస్థల అనుమతులు, బియ్యం నిల్వలు, కొనుగోలు--విక్రయ ధరలు, బిల్లుల జారీ తదితర అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుని, నిత్యావసరమైన బియ్యం సామాన్యుడికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# దేవుని ప్రతిబింబాలు పిల్లలు

**"అనురాగ్" ప్రత్యేక పాఠశాల సందర్శన లో మిజోరాం మాజీ గవర్నర్ కుమ్మనం రాజశేఖరన్**








**కాప్రా, అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యెల్లారెడ్డి గూడ లో కల "అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల"ను మిజోరం మాజీ గవర్నర్ కుమ్మనం రాజశేఖరన్ మంగళవారం ఉదయం 10:00 గంటలకు సందర్శించారు.అక్కడి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, సిబ్బంది మరియు తల్లిదండ్రులతో తన విలువైన సమయాన్ని గడిపారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పుష్పగుచ్ఛాలతో కుమ్మనం రాజశేఖరన్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పాఠశాల ప్రాంగణంలో పర్యటించి, తరగతి గదులను సందర్శించారు . పిల్లలు తమ ప్రతిభ మరియు సామర్థ్యాలను ప్రదర్శిస్తూ తయారుచేసిన చిత్రాలు, చేతిపనులు మరియు సృజనాత్మక కళాకృతులతో కార్యక్రమ హాల్ ను అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా కుమ్మనం రాజశేఖరన్ పిల్లలకు ఆపిల్ పండ్లు, అరటిపండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేసి, వారిలో అపారమైన ఆనందాన్ని, సంతోషాన్ని నింపారు. డాక్టర్ రామ్ , ఫౌండర్ విశిష్ట అతిథికి మరియు ఇతర ఆహ్వానితులకు స్వాగతం పలికారు. కుమ్మనం రాజశేఖరన్ మరియు ఇతరులు దీప ప్రజ్వలన చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది.వొకాషనల్ కు చెందిన విద్యార్థిని మమత, ప్రార్థనా గీతాన్ని ఆలపించింది.ఈ సందర్భంగా కుమ్మనం రాజశేఖరన్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద యొక్క స్ఫూర్తిదాయకమైన మాటలను గుర్తుచేశారు , "సంతోషంగా ఉండండి మరియు ఇతరులను సంతోషపెట్టండి." సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండటం మరియు ఇతరులలో ఆనందాన్ని పంచడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు .చప్పట్లు కొట్టడం మరియు నవ్వడం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లడుతూ,చిరునవ్వు ఎల్లప్పుడూ మనకు మరియు ఇతరులకు మంచి ఆలోచనలను కలిగిస్తుందని అన్నారు. పిల్లలను ప్రశంసిస్తూ, "ఈ పిల్లలు ప్రత్యేకమైనవారు మరియు దేవుని ప్రతిబింబాలు" అని తెలిపారు . ఈ సంస్థను సందర్శించడం పట్ల కుమ్మనం రాజశేఖరన్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు మానసిక దివ్యాంగుల పిల్లల సంక్షేమం, విద్య మరియు అభివృద్ధి కోసం డాక్టర్ రామ్ మరియు శ్రీమతి .బిందు,డైరెక్టర్ చేస్తున్న సేవలను ప్రశంసించారు.ఈ సారి పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని కోరికను వ్యక్తం చేశారు.ఈ సందర్భముగా డాక్టర్ రామ్,ఫౌండర్ మరియు శ్రీమతి బిందు కలిసి శ్రీ కుమ్మనం రాజశేఖరన్ ను శాలువా మరియు జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సజీవ్ కుమార్, డాక్టర్ లాల్ కృష్ణ మణికంఠ, తల్లిదండ్రులు, సిబ్బంది మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.డాక్టర్ రామ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది; ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథికి, తల్లిదండ్రులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు మరియు కార్యక్రమ విజయవంతమైన నిర్వహణకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం సూచించిన పక్క డైట్ మెనూ అమలు చేసి నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**
**తొర్రూరు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**మహబూబాబాద్/తొర్రూరు అక్టోబర్ 06 (వార్తప్రభ):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కా డైట్ మెనూ అమలు చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ ఆదేశించారు. మంగళవారం తొర్రూరు మండల కేంద్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు విద్య బోధనలు, డైట్ మెనూ, యూనిఫామ్, నోట్ బుక్స్, తదితర అంశాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్లాస్ రూమ్ తిరుగుతూ విద్య బోధనలను పరిశీలించారు. స్టోర్ గదిని పరిశీలించి నిత్యవసర వస్తువుల యొక్క నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు. స్టోర్ రిజిస్టర్ ను చెక్ చేశారు, ప్రభుత్వం కల్పిస్తున్న పక్క డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలతో వేడివేడి ఆహారాన్ని అందించాలని, వంట సిద్ధం చేసే సిబ్బందికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు, కిచెన్ షెడ్యూలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులలో నిరంతరం విద్యుత్, స్వచ్ఛమైన త్రాగునీరు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. పిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తుగా వారిని గమనిస్తూ ఉండాలని మానసిక స్థితిగతులను శిక్షణ తరగతుల నివారి నిర్వహించాలని తెలిపారు, నూతన విద్యా విధానం టెక్నాలజీ డిజిటల్ తరగతులు నిర్వహించి అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం కృషి చేయాలని తెలిపారు, ప్రతి సబ్జెక్టు తోపాటు ఇంగ్లీష్ సబ్జెక్టు పై ప్రావీణ్యత వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పిల్లలకు షెడ్యూలు ప్రకారం తరగతులు నిర్వహించాలని టెస్ట్ , నోట్స్ బుక్కులు, యూనిఫార్ములు అందించాలని, సూచించారు.వసతి గృహం ప్రాంగణంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని అట్టి తాళపు చెవి ప్రత్యేక అధికారి వద్ద ఉండాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని నాగలక్ష్మి, తొర్రూరు ఆర్డీవో గణేష్, తాహసిల్దార్ గడీల శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా ఎస్టేట్లో బైట్ స్ట్రీట్ గ్రాండ్ ప్రారంభోత్సవం...

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి,అక్టోబర్ 6(వార్తా ప్రభ):**కుత్బుల్లాపూర్ సుచిత్రలోని శ్రీ దుర్గా ఎస్టేట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బైట్ స్ట్రీట్ ఫుడ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన బైట్ స్ట్రీట్ రెస్టారెంట్ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వ్యాపార రంగంలో నిర్వాహకులు మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. వారి ఆహ్వానం మన్నించి కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావుని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ యాదవ్, బిజెపి నాయకులు నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**వేదిక అన్నపరెడ్డి పల్లిలోఏఈ కిషన్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లిలో పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏఈ కిషన్ తెలిపారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కాలిపోయిన విద్యుత్ మార్పిడి పరికరాలు, విద్యుత్ హెచ్చుతగ్గులు, విద్యుత్ బిల్లులు, మీటర్ల సమస్యలు, విద్యుత్ సేవలకు సంబంధించిన ఇతర సమస్యలపై వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని పేర్కొన్నారు. గతంలో పరిష్కారం కాని సమస్యలను కూడా ఈ వేదికలో తెలియజేయవచ్చన్నారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏఈ కిషన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## సుజాతనగర్‌లో రూ.5.33 కోట్లతో అభివృద్ధి పనులు

**రూ.10 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్: సుజాతనగర్ కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణాలు త్వరలో చేపడతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడం గర్వంగా ఉందన్నారు.సుజాతనగర్ పరిధిలోని 20, 21, 23 డివిజన్లలో రూ.5.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 37 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. 20వ డివిజన్‌లో రూ.1.99 కోట్లతో 16 పనులు, 21వ డివిజన్‌లో రూ.1.43 కోట్లతో 9 పనులు, 23వ డివిజన్‌లో రూ.1.91 కోట్లతో 12 పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారులు, డ్రైనేజీలు, పార్కులు తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాధనం సద్వినియోగమయ్యేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కొత్తగూడెం కార్పొరేషన్ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత, కమిషనర్ సుజాత, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మండే హనుమంతరావు, సిపిఐ నాయకులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, ఈర్ల మల్లేష్, తాళ్లూరి పాపారావు, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, అధికారులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించండి

**సమన్వయ సమావేశంలో అధికారులను కోరిన మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 6 (వార్తాప్రభ)** :మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు.?డీకే ఎన్‌క్లేవ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన 'వన్ డే – వన్ వార్డ్' రివ్యూ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ వివిధ విభాగాల అధికారులు, కాలనీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొని సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. డ్రైనేజీ, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు.?పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని, వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుష్మా, డివిజనల్ ఇంజనీర్లు శ్రీదేవి, శశిధర్, యూబీడీ మేనేజర్ సతీష్ బాబు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వందకు వంద కూటమికే...
## బాబు పవన్ టార్గెట్ !

చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిస్తే ఎలా ఉంటుందో 2024 ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. పవన్ చరిష్మా బాబు అనుభవం కలిసి బిగ్ సౌండ్ చేశాయి. ఏపీ రాజకీయాలను తిరగ రాశాయి. అంతకు ముందు ఎన్నడూ లేని విధంగా 95 శాతం సీటు షేర్ తో ఒక రాజకీయ అద్భుతాన్ని సృష్టించాయి. మళ్లీ రెండేళ్ళ తరువాత ఆ అద్భుతాన్ని రిపీట్ చేయాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఇది నిర్ణయం మాత్రమే కాదు గట్టి పట్టుదల అని చెప్పాల్సి ఉంది. వైసీపీకి ఆ మిగిలిన 5 శాతం సీటు షేర్ ని స్థానిక సంస్థల ఎన్నికల్లో దక్కకుండా చేయాలని ప్రతిన పూనాయి. చంద్రబాబు పవన్ ల మధ్య జరిగిన స్థానిక ఎన్నికల గురించిన చర్చ అయితే ఏపీలో వైసీపీకి నో చాన్స్ అంటూ చెక్ పెట్టేలా సాగింది అని అంటున్నారు.ఒక్క సీటూ రాకుండా : ఏపీలో వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాటపడుతోంది. అయితే వైసీపీకి ఒక్క సీటు కూడా రానీయకుండా చేయాలని కూటమి గట్టి పంతం మీద ఉంది. కూటమి ఐక్యంగా ముందుకు సాగితే అది సాధ్యమే అని కూడా అంటున్నారు. కూటమిలో టీడీపీ జనసేన బీజేపీ పార్టీలు ఉన్నాయి. మూడు పార్టీలు వాటి నాయకులు క్యాడర్ అంతా కూడితే కనుక వైసీపీని ఈజీగానే ఢీ కొడతారని అంటున్నారు. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పక్షానికే మొగ్గు ఉంటుంది. మరో సగం పాలన అంతా అధికార కూటమి చేతుల్లోనే ఉంటుంది కాబట్టి జనాలు కూడా తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని కూటమికే ఓటేస్తారు. దాంతో పాటు కూటమి రాజకీయ వ్యూహాలు కూడా తోడు అయితే కచ్చితంగా మరో బ్లాక్ బస్టర్ పొలిటికల్ హిట్ గా చంద్రబాబు పవన్ ల కాంబో నిలిచి పోతుందని అంటున్నారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల గురించిన వార్తలు మొదలైన దగ్గర నుంచి టీడీపీ జనసేనల మధ్య సీట్ల సర్దుబాటు ఎలా జరుగుతుంది, ఏ విధంగా ముందుకు సాగుతారు అన్నది చర్చకు వస్తూనే ఉంది. ఎందుకంటే జనసేన ఈసారి ముప్పయి శాతానికి తక్కువ లేకుండా సీట్లు తీసుకోవాలని అనుకుంది. దాంతో జనసేన ఏ విధంగా కోరబోతోంది, టీడీపీ రియాక్షన్ ఏమిటి అన్నది అయితే ఆ రెండు పార్టీలలోనే కాదు ఏపీ రాజకీయాల్లోనే ఉత్కంఠగా మారింది. ఇక మంగళవారం అయితే ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు సాగింది. అంతా సాఫీగానే సాగింది అని అంటున్నారు. ఇక బాబు ఇంటికి వచ్చిన పవన్ కి మంత్రి నారా లోకేష్ ఆత్మీయ స్వాగతం పలికారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానం గురించి నిర్వహించిన సమావేశంలో భాగంగా సీట్ల సర్దుబాటు విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది. పార్టీలతో కాదు కూటమిగా ముందుకు పోవాలని నిర్ణయించారు అని అంటున్నారు. బలం ఉన్న చోట పోటీకి మిత్రులు దిగాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు అని అంటున్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘ చర్చ జరిగింది అని భోగట్టా. అలాగే టీడీపీ, జనసేన పార్టీల మధ్య సమన్వయానికి కమిటీ ఏర్పాటుకు యోచన చేయడంతో పాటు బలమున్న చోట మిత్రపక్షాలు పోటీ చేసేలా బాబు పవన్ అంగీకారానికి వచ్చారని చెబుతున్నారు. ఎవరు ఎక్కడ పోటీ చేశారన్నది ముఖ్యం కాదు, సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ సాధించడమే ముఖ్యమని కూటమి పార్టీలు తీర్మానించాయని చెబుతున్నారు. అందుకే టీడీపీ-జనసేన మధ్య సమన్వయం కోసం జాయింట్ మెకానిజం ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ఆ విధంగా కూటమి ఐక్యతపై క్యాడర్‌కి స్పష్టమైన సందేశం ఇవ్వాలని సైతం నిర్ణయించారని అంటున్నారు. మొత్తానికి కూటమి పూర్తి బలంతో అంతకంటే ఐక్యతతో ముందుకు వస్తోంది. మరి కూటమిని ఢీ కొట్టేందుకు వైసీపీ ఏ విధంగా వ్యూహ రచన చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది.

## పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే సుజనా చౌదరి సమీక్ష



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి) ఎమ్మెల్యే సుజనా చౌదరి వీ ఎం సీ ఇంజనీరింగ్ అధికారులతో పశ్చిమ నియోజకవర్గంలోని పెండిం గ్ , అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు భవానిపురం , ఎన్డీయే కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో స్థానిక ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డివిజన్లలో నిలిచిపోయిన మరియు పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రధానంగా కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత కాంప్లెక్సు రీ డెవలప్మెంట్, కొండ ప్రాంత వాసులకు నిరంతరం స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీరు అందించడం, స్మశానవాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి, రివర్ ఫ్రంట్ బ్యూటిఫికేషన్ మరియు పెండింగ్ లో ఉన్న స్ట్రాం వాటర్ డ్రైన్ల (వరద నీటి కాలువల) నిర్మాణ పనులపై సమీక్షించారు ప్రభుత్వ గ్రాంట్లు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ స్పెషల్ ఆఫీసర్ ఎం మధు, చీఫ్ ఇంజనీర్ సత్య కుమారి,ఎస్ ఈ చంద్రశేఖర్, ఈ ఈ శ్రీనివాస్, డి ఈ లు పురుషోత్తం , కరుణాకర్ , నియోజకవర్గ స్పెషల్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో పిచ్చి మొక్కలు, గడ్డిని రోటర్ ద్వారా తొలగించిన విద్యా కమిటీ చైర్మన్.





పెనుగంచిప్రోలు – అక్టోబర్ 6( వార్త ప్రభ ) పెనుగంచిప్రోలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ ముండ్లపాడు నందు నూతనంగా ఎన్నికైన పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భోగి వినీల్ కుమార్ స్వయంగా ట్రాక్టర్ ను తీసుకొని వచ్చి, పాఠశాల ఆవరణలో ఇబ్బందికరంగా ఉన్న పిచ్చి మొక్కలు,గడ్డిని రోటవేటర్ ద్వారా తొలగించడం జరిగింది . చైర్మన్ గా ఎన్నికైన వినీల్ కుమార్ పాఠశాల పై దృష్టి పెట్టి పాములు తిరిగే ప్రదేశం ను శుభ్రం చేసి విద్యార్థుల భద్రత పై మరియు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తునందుకు గాను వారి కృషిని విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు ప్రధానోపాధ్యాయులు బి లింగయ్య మరియు షేక్ ప్రైమర్ కొనియాడారు.

## పశ్చిమలో 2వ రోజు స్థానిక పోరుకు సిద్ధం - ప్రజా సమస్యలపై యుద్ధం పర్యటన

### కూటమి వైఫల్యాలను నిలదీస్తే దాడులా? - మాజీ మంత్రి వెలంపల్లి
### ప్రజల పక్షాన పోరాటానికి భయపడే ప్రసక్తే లేదు: మాజీ మంత్రి వెలంపల్లి





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి)కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన స్థానిక పోరుకు సిద్ధం -- ప్రజా సమస్యలపై యుద్ధం! పర్యటన విజయవంతంగా కొనసాగుతోందని మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం పాత 45వ, నూతనంగా ఏర్పడిన 41వ డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతాల్లో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రుహుల్లా, డివిజన్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కొండ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డ్రైనేజీ కాలువల నిర్వహణ లేక, మంచినీటి పైపులైన్లు లీకవుతూ, వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలకు నేడు రిజిస్ట్రేషన్లు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదకరంగా మారిన కొండ రాళ్ల రక్షణ చర్యలు చేపట్టే నాథుడే కరువయ్యాడని, ఇక్కడి ఎమ్మెల్యే గానీ, ఎంపీ గానీ కనీసం ప్రజల ముఖం చూసేందుకు కూడా రాలేదని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారని తెలిపారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిరుపేద మహిళలకు అండగా నిలిచిన 'చేయూత' పథకం నిధులను కూటమి ప్రభుత్వం అన్యాయంగా నిలిపివేసిందని వెలంపల్లి దుయ్యబట్టారు. 60 ఏళ్లు నిండిన వృద్ధులకు, భర్తను కోల్పోయిన ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన పేదల సంక్షేమాన్ని గాలికొదిలేసి, సంక్షేమ పథకాలను అటకెక్కించిన కూటమి పాలకులకు ప్రజల ముందు నిలబడే నైతిక హక్కు లేదని విమర్శించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ తాము నిర్వహిస్తున్న శాంతియుత పర్యటనను చూసి ఓర్వలేక అధికార పార్టీ నాయకులు, వారి తొత్తులు అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని వెలంపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. "మేము జగనన్న సైనికులం.. బెదిరింపులకు, చిల్లర చేష్టలకు భయపడే వ్యక్తిని కాను. మైకులు, ఆర్భాటాలు లేకుండా నిశ్శబ్దంగా ప్రజల కష్టాలు తెలుసుకుంటుంటే ఎందుకు వణుకు పుడుతోంది? మీకు నిజాయితీ, దమ్ము ఉంటే పేదలకు న్యాయం చేయడంలో, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పోటీ పడండి" అని సవాల్ విసిరారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి ఏకపక్షంగా వ్యవహరించవద్దని ఆయన హితవు పలికారు. ప్రజల కోసం నిరంతరం క్షేత్రస్థాయిలోనే ఉంటామని, ప్రతి డివిజన్‌లోనూ నిరంతరాయంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని వెలంపల్లి శ్రీనివాసరావు తేల్చిచెప్పారు.

## మైసూరు దసరా, కోల్‌కత్తా దుర్గాపూజ తరహాలో విజయవాడ ఉత్సవ్
# 10 రోజుల పాటు ఘనంగా నిర్వహణ

### - ప్రజలందరూ భాగస్వాములు కావాలి







విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి)విజయవాడ నగర కీర్తిని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా నిర్వహించనున్న లి"విజయవాడ ఉత్సవ్"లిలికు పున్నమి ఘాట్ వద్ద పనులు ప్రారంభం కావడం సంతోషకరమని పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్దా వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) నేతృత్వంలో విజయవాడ ఉత్సవ్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పున్నమి ఘాట్ పరిసర ప్రాంతాలను ప్రధాన వేదికగా చేసుకుని 10 రోజుల పాటు వివిధ సాంస్కృతిక, కళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ , కేంద్ర, రాష్ట్ర ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులను ఉత్సవానికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భారత రాష్ట్రపతి కూడా హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.మైసూరు దసరా, కోల్‌కతా దుర్గాపూజ తరహాలో విజయవాడ ఉత్సవ్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బుద్దా వెంకన్న గారు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చెప్పారు.కనకదుర్గ అమ్మవారి దర్శనంతో పాటు విజయవాడ ఉత్సవ్‌లో లక్షలాది మంది ప్రజలు పాల్గొని, విజయవాడ కీర్తిని దశదిశలా వ్యాపింపజేయాలని బుద్దా వెంకన్న పిలుపునిచ్చారు."విజయవాడ ఉత్సవ్ -- విజయవాడ ప్రజల ఉత్సవం"ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి!ఈ కార్యక్రమంలో గన్నె నారాయణ ప్రసాద్, గొట్టుముక్కల రఘురాం రాజు, మాదిగని గురునాథం, ఎమ్ డీ ఫతావుల్లా, పి చిన్న సుబ్బయ్య గుర్రంకొండ, ఎస్కె ఆశ, బడుగు గణేష్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు కేవలం శుభ్రమైన త్రాగునీరే అందేటట్టు పటిష్టమైన చర్యలు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి) ప్రజలకు కేవలం శుభ్రమైన త్రాగునీరే అందేటట్టు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరంలో విస్తృతంగా పర్యటించి, వివిధ ప్రాంతాల్లో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, దోమల నియంత్రణ, ప్రజలకు అందుతున్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేముల శ్యామలాదేవి రోడ్, భగత్‌సింగ్ రోడ్, సత్యనారాయణపురం, అజిత్‌సింగ్‌నగర్, సుందరయ్యనగర్ కట్ట ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.సత్యనారాయణ పురంలోని భగత్‌సింగ్ రోడ్ వద్ద గల వీఆర్ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి డివిజన్‌లోని వాటర్ ప్లాంట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు, నిర్వహించాల్సిన ల్యాబ్ పరీక్షలను నిర్దేశిత సమయంలో నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నగర ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా శుద్ధమైన, ఆరోగ్యకరమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సుందరయ్యనగర్ కట్ట ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ అక్కడి పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, త్రాగునీరు వృథా కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో నిల్వ ఉన్న నీటిని ఆయా స్థలాల యజమానులతో తొలగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షం కురిసిన ప్రతిసారి వెంటనే యాంటీ మలేరియా కార్యకలాపాలు చేపట్టి, దోమల అభివృద్ధికి అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.తదుపరి అజిత్‌సింగ్‌నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. అక్కడ ఆహార నాణ్యత, త్రాగునీటి సరఫరా, వాడుక నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అన్న క్యాంటీన్లలో ప్రజలకు అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎటువంటి లోపం లేకుండా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని, ఏ చిన్న సమస్య గుర్తించినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే. ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణమూర్తి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈట్ స్ట్రీట్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో విద్యాధరపురం, సితార సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న ఈట్ స్ట్రీట్ ను ఎమ్మెల్యే సుజనా చౌదరి , ఏపీ నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా,అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు.నేషనల్ హెల్త్ మిషన్ అండ్ కమిషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ మరియు వీ ఎం సీ సాధారణ నిధుల ద్వారా రూ 1.78 కోట్లతో ఈ ఈట్ స్ట్రీట్ ను ఏర్పాటు చేయనున్నారు. వినియోగదారులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి మరియు వ్యాపారాలు విజయవంతంగా నడవడానికి ఫుడ్ కోర్ట్ లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు..ఈట్ స్ట్రీట్ కు అవసరమైన పార్కింగ్, సిట్టింగ్ ఏరియా, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణం వంటి తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో చర్చించారు. చీఫ్ ఇంజనీర్ పీ సత్య కుమారి ,పార్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ చంద్రశేఖర్, ఎ ఈ కే శరత్ స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు..

## వర్షాలు సమృద్ధిగా కురవాలని పాత శివాలయంలో వరుణ జపం పూజలు





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి) విజయవాడ వన్‌టౌన్‌వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ విజయవాడ వన్‌టౌన్‌లోని పాత శివాలయంలో వరుణ జపం పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ చైర్మన్ ధనేకుల వెంకట సుబ్బారావు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్దా వెంకన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రకృతి అనుకూలంగా ఉండాలని శివుని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జక్కంపూడిలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి) పోషణ మహోత్సవాల్లో భాగంగా జక్కంపూడి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హెలెన్ , మేడూరి నరేంద్ర , రాయుడు శ్రీనివాసరావు , దాసరి చంద్రయ్య, ఏ ఎన్ ఎమ్ పాల్గొని గర్భిణీలను ఆశీర్వదించారు.గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి కు వినతి పత్రం అందజేత



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి)ఆశా వర్కర్ల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి కు మంగళవారం భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని, వారాంతపు సెలవులు క్యాజువల్ లీవ్స్, మెడికల్ లీవ్స్ ఇవ్వాలని , పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశా వర్కర్స్ గా మార్చాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇతర సౌకర్యాలను మెరుగుపరచాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి కు వినతి పత్రం అందజేశారు.ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టం చేశారు.సిఐటియు నాయకులు ఈ వీ నారాయణ , సుబ్బారెడ్డి పశ్చిమ ఆశా వర్కర్లు హవీలా కుమారి, కే అరుణ కుమారి, హలాంబి, ఎ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాక్సింగ్ పోటీలకు కెబిఎన్ విద్యార్థులు



విజయవాడ పశ్చిమ అక్టోబరు 6 : (వార్త ప్రభ ప్రతినిధి) కృష్ణాయూనివర్శిటీ స్థాయిలో జరిగిన జరిగిన అంతర కళాశాలల పురుషుల బాక్సింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కె.బి.ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీన లొయోలా కళాశాలలో పోటీలు జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు జి. పవన్ (70 -- 75 కేటగిరీ); వై.ముకేశ్ యాదవ్ (50–55 కేటగిరీ); వి.మురళి (55–60 కేటగిరి); కె.వెంకటేశ్వర్లు (60–65 కేటగిరీ) బంగారుపతకాలు సాధించారన్నారు. వీరు త్వరలో డిల్లీలో జరుగుబోయే అఖిలభారత విశ్వవిద్యాలయాల పురుషుల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించి, ఎంపికయ్యారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు ఫీజుల 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ పతకాలు సాధించిన విద్యార్థులను ఇతర విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు విద్యార్థులను అభినందిస్తూ ప్రసంగించారు. వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావును కూడా యాజమాన్యం సత్కరించింది.

# రానున్న ఎన్నికల్లో నూతన 40 వ, డివిజన్ ఈ సారీ వైసిపీ కైవసమేనా

**త్వరలో వైసీపీ కండువా కప్పుకొనున్న మాగం ఆత్మరాము**



**యేమినేని వెంకట రమణ**

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సంస్తా గత ఎన్నికల్లో తన సత్తా చాటుకొని మేయర్, కార్పొరేటర్ పదవులు చేజిక్కించుకోవాలని వైసీపీ నాయకులు ముందుగానే ప్రచారం మొదలెట్టారు. ఐతే ఈ సారి కార్పొరేటర్ పదవులు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం కసరత్తు చెయ్యాల్సి వస్తోంది. ఐతే గెలుపు గుర్రాలకే ఈ అవకాశం ఇవ్వాలి. పార్టీ నుండి బయటకు వెళ్లిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకొని వారికే సీటు ఇవ్వాలనే ఆలోచన మాజీ మంత్రి వెల్లంపల్లి కి లేక పోలేదు అదే జరుగుతే వైసీపీ కంచుకోట గా వున్నా పాత 43 వ, డివిజన్, కొత్త 40 వ, డివిజన్ లో మళ్ళీ తన సత్తా చాటుకోడానికి వైసీపీ నాయకులు పావులు కదుపుతున్నారు. ఇలాంటి తరుణంలో ఏ పార్టీ లో వున్నా గాని వ్యక్తిగతంగా ఆ డివిజన్ లో పట్టు వున్న యాదవ సామాజిక వర్గానికి చెందిన మాగం ఆత్మరాము పేరు తెరపైకి వస్తోంది. బి సీ రిజర్వేషన్ గా ఆ డివిజన్ కేటాయిస్తే అది యాదవులు ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్నందున యాదవులకే కేటాయించే అవకాశం వుంది. ఇదే డివిజన్ లో మంచి పట్టున్న యాదవ సామాజిక నాయకులు చెవుల ఆంజనేయులు ఇటీవల తెదేపా చేరిన విషయం తెలిచిందే అందుకే ఈ సీటు ఆత్మరాము తెదేపా కి రాజీనామా చేయించి వైసీపీ కండువా కప్పి అయన కే కార్పొరేటర్ అభ్యర్థి గా నిలబెట్టాలానే వ్యూహం లో వెల్లంపల్లి వున్నాట్టు విశ్వసనీయ సమాచారం గతంలో ఆత్మరాము గరుడగట్టిన సీపీఐ నాయకులు సామాజిక సేవలో అయన అందరి వాడిగా స్థానికుల్లో సుస్థిర స్థానం సంపాదించారు. మారుతున్న రాజకీయ సమీకరణాల ప్రభావంతో 2018 వైసీపీ లో చేరారు. అంతర్గత కారణాలు వల్ల 2024 లో తెదేపా లో చేరారు. తన కమ్యూనిస్ట్ భావ జాలాల అక్కడా ఇమడలేక అంతర్మధనంకి గురైయ్యారని ఆత్మారము వర్గీయలు ఆవేదన వ్యక్తి చేశారు. ఇలాంటి తరుణంలో అయన చూపు వైసీపీ వైపు మల్లిందనే ప్రచారం జరుగుతుంది. ఐతే అతి త్వరలో మాగం ఆత్మా రాము త్వరలో వైసీపీ కండువా కప్పుకోడానికి రంగం సిద్ధం కానుందని తెలిసింది. ఈ విషయంపై ఆత్మారాము ని "వార్త ప్రభ ప్రతినిధి " వివరణ అడుగ్గా మాట దాటేశారు

## కాంగ్రెస్ పట్టాభి భవనం లో అభినందన సభ

**మచిలీపట్నం అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పరిధిలోని మాచవరం, వలందపాలెం, ఆనందపేట, ఇనుగుదురుపేట ప్రాంతాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్టోబర్ 3న విజయవాడలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ షర్మిలారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్



పార్టీలో నూతనంగా చేరిన నాయకులకు మచిలీపట్నం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్, రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ శౌంఠి నాగరాజు ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని పట్టాభి భవన్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన నాయకులను కండువాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీపట్నం నగరంలోని 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థులను పోటీకి దింపుతామని నాయకులు తెలిపారు. అలాగే మేయర్ పదవికి రిజర్వేషన్‌కు అనుగుణంగా బలమైన అభ్యర్థిని బరిలోకి దింపుతామని పేర్కొన్నారు. నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో షేక్ చిన్న బాజీ, ఎండీ హమీద్, పుప్పాల సాయి, షేక్ రబ్బాని, నాడ మాధవరావు, ఎండీ బాజీ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రజియా సుల్తానా, షేక్ అయ్యూబ్, అఖ్తర్ జమాని బేగం, జన్ను వెంకటేశ్వరరావు, నల్లబోలు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనకళ్ళ ను సత్కరించిన మత్స్యకార సమితి నాయకులు



**మచిలీపట్నం అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావును ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి నాయకులు అభినందించారు.మంగళవారం మచిలీపట్నంలోని కొనకళ్ళ కార్యాలయంలో సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, నాయకులు నాగిడి తాతారావు, కర్రి కృష్ణమూర్తి, ఎన్. అర్జునరావు తదితరులు కొనకళ్ల నారాయణరావును కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య వ్యాపారం నిర్వహిస్తున్న మత్స్యమిత్ర గ్రూపుల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లాలోని తీర ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు సైతం సమర్థవంతంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్న ఘనత కొనకళ్ళ నారాయణరావుకు దక్కుతుందని అన్నారు.అనంతరం కొనకళ్ళ నారాయణరావును దుశ్శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బీసీ రాష్ట్ర నేత కొనకళ్ల జగన్నాథం పాల్గొన్నారు.

## ఏర్పాట్లు భేష్

**ఆనందం వ్యక్తం చేసిన సోమనాథ్ యాత్రకు వెళ్లిన భక్తులు**





**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 6( వార్త ప్రభ )** రాష్ట్ర దేవాదాయ శాఖ, మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సోమనాథ్ స్వాభిమాన్ యాత్రకు పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం నుండి వెళ్లిన భక్తులు మంగళవారం గుజరాత్ లోని వీరవల్లి రైల్వే స్టేషన్ కు ఉదయం 8 గంటలకు చేరుకున్నారు. అక్కడ నుండి గుజరాత్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో మరో రెండు గంటల్లో సోమనాథ్ ఆలయానికి చేరుకొనున్నట్లు భక్తులు తెలిపారు.సోమనాథ్ యాత్రకు వెళ్లిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నా ప్రత్యేక ఏర్పాట్లపై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ తైక్వాండో పోటీలో దామినికి కాంస్య పతకం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ స్థాయి తైక్వాండో పోటీలో జూపూడి గ్రామానికి చెందిన కలతోటి దామిని ప్రతిభ కనపరిచి కాంస్య పతకం కైవసం చేసుకుంది. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో ఈ నెల 2 నుంచి 4 వరకు జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలో అండర్ 17- 55-59కేజీల బాలికల విభాగంలో కురిగీ లో వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో పోటీ పడి కాంస్య పతకశీ గెలుచుకుంది. ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ అంకమ్మరావు ఆధ్వర్యంలో శిక్షణ పొందిన దామిని ప్రతిభ కనబర్చి విజయకేతనం ఎగురవేసింది. దామిని ఇప్పటి వరకు నాలుగు జాతీయ పతకాలు సాధించింది. దామిని గతంలో కూడా వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటిల్లో పతకాలు సాధించింది. దామిని తన ప్రతిభను చాటి పతకాలు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడి గ్రామానికి చెందిన దామిని గుణదల డాన్ బోస్కో స్కూల్ లో 10వ తరగతి చదువుతోంది.జాతీయ స్థాయిలో రాణించిన దామినినీ కోచ్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో పాటు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.




## కుదప హై స్కూల్ నందు ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమం

**రెడ్డిగూడెం, అక్టోబర్, 06(వార్తాప్రభ ప్రతినిధి ):**ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా మంగళవారం రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుదప హైస్కూల్ నందు విద్యార్థులకు రెడ్డిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలియజేశారు .అదేవిధంగా మహిళలు మరియు బాలికల భద్రత, వేధింపులు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసుల సహాయం పొందే విధానం గురించి అవగాహన కల్పించి రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కలిగే



ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు .విద్యార్థులు చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యతను అలవర్చుకొని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.

## కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీనామా చేయాలి



**రెడ్డిగూడెం అక్టోబర్ 6(వార్తాప్రభ ప్రతినిధి ):** దేశంలో పౌరుల ఓటును అన్యాయంగా తొలగించి పౌరుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, ఎన్నికల సంఘం నియామకంలో సవరించిన చట్టం రద్దు చేసి గతంలో ఉన్న చట్ట ప్రకారం ఎన్నికల సంఘాన్ని నియమించాలని కోరుతూ సిపిఎం, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ల ఆధ్వర్యంలో రెడ్డిగూడెం ప్రధాన సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు సిపిఎం మండల కార్యాలయం నుంచి సెంటర్ వరకు కేంద్ర ఎన్నికల సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యం మాధవరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా పౌరుల ఓటును అన్యాయంగా తొలగించడం వెనుక కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం హస్తం ఉందని, నరేంద్ర మోడీ, అమిత్ షా, బిజెపి చెప్పినట్టు కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ పౌరుల హక్కులను బిజెపి హరించివేస్తుందనీ కనుక కేంద్ర ఎన్నికల కమీషనర్ పై ఛీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, రామిరెడ్డి, మోహనరెడ్డి, పాములపాటి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ వైద్య కళాశాలలో పారామెడికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



**తిరుపతి, అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎస్వీ వైద్య కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి రెండు సంవత్సరాల కాలవ్యవధి గల పారామెడికల్ (అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్) డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల అదనపు వైద్య విద్యా సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఇంటర్మీడియట్‌లో బైపీసీతో పాటు ఎంపీసీ విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ డిప్లొమా కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఎస్వీ వైద్య కళాశాలలో మొత్తం 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్, విజయవాడ ఆధ్వర్యంలో, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు డాక్టర్ రవి ప్రభు తెలిపారు.అర్హత, ఇతర నిబంధనలకు సంబంధించిన వివరాలతో కూడిన దరఖాస్తు ఫారాలను ఖఖఖ.ఖజూజూఎఎ.ఖశీ.ఱఅ లేదా ఖజూయిఖష్ట్రజూఎ.ఖశీ.ఱఅ వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను రూ.100 రుసుముతో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఎస్వీ వైద్య కళాశాలలోని పారామెడికల్ విభాగంలో సమర్పించి నమోదు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణ అనంతరం కళాశాల అధికారులు వాటిని పరిశీలించి అర్హత ప్రమాణాల ప్రకారం తుది జాబితాను విడుదల చేస్తారని తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన నియమ నిబంధనలను పూర్తిగా పరిశీలించాలని ప్రిన్సిపాల్ సూచించారు.మరిన్ని వివరాల కోసం 09440879943 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అలైడ్ హెల్త్ సైన్సెస్) డాక్టర్ ఎన్. మాధవీలత, అలైడ్ అండ్ హెల్త్ సైన్సెస్ సెక్షన్ ఇన్‌చార్జి శ్రీమతి నీలా రెడ్డి, కళాశాల పీఆర్‌ఓ వీరకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం హనుమంతరావు ప్రచారం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**రాబోవు కృష్ణా-గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మలినేని హనుమంతరావు ఇబ్రహీంపట్నంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం మూలపాడు,కొటికలపూడి గ్రామాలలో, కొండపల్లి బాలుర, బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతు నొప్పి ను వినిపించే వినిపించేలా పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఎం.హనుమంతరావు మాట్లాడుతూ గతంలో పనిచేసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు శాసనమండలిలో తమ వాణిని వినిపించి అప్రెంటిస్ వ్యవస్థ రద్దు, మెరుగైన పదవ పిఆర్సి సాధన, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నోటిఫికేషన్ తదితర సమస్యలను శాసనమండలలో ప్రస్తావించి మంచి ఫలితాలు సాధించుటకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య, జిల్లా కార్యదర్శి రెడ్ స్టార్, జిల్లా కార్యవర్గ సభ్యులు,హరి ప్రసాద్, బి రమేష్,మండల నాయకులు శ్రీ కె జే. ఆర్మ్ స్ట్రాంగ్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్ఏ లు నిరసన

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్ఏలు**



**అనుమసముద్రంపేట అక్టోబర్ 06 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రభుత్వం తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ ఏఎస్ పేట మండల వీఆర్వోల సంఘం రాష్ట్ర వీఆర్ఏ ల సంఘం పిలుపుమేరకు తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసుతోపాటు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసి తమ డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాలలో 20వేల మందికి పైగా రెవిన్యూ గ్రామ సహాయకులు వీఆర్ఏలుగా విధులు నిర్వహిస్తూ కేవలం 10,500 మాత్రమే జీతం తీసుకుంటున్నామని ఆ చాలి చాలని జీతంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ అయినప్పటికీ తమ విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తమ పనితనాన్ని గుర్తించి పే స్కేలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఎలాంటి షరతులు లేకుండా అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలన్నారు.నామినీలుగా పనిచేస్తున్న వారికి విఆర్ఏలుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ పోరాటాన్ని సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.తహసిల్దార్ కార్యాలయం ఎదుట తమ నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ సంగం మండల కార్యదర్శి టి రాజేష్ ఏఎస్ పేట మండల వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు జి రామకృష్ణ కార్యదర్శి సునీల్ కుమార్ ఉపాధ్యక్షుడు వెంకటరమణ కే లక్ష్మీ డి ధనలక్ష్మి మండలంలోని అందరూ వీఆర్ఏలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి

**ఎంపీ వల్లభనేని బాలశౌరి.**



**మచిలీపట్నం అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ రహదారుల శాఖ అధికారులతో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ రహదారి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా గుడివాడ ఫ్లైఓవర్ నిర్మాణం, గుడివాడ పట్టణంలోని రహదారి పనులు, నందివాడ మండలం పుట్టంగుంట వద్ద బుడమేరు వాగుపై నిర్మించనున్న వంతెన తదితర పనులపై అధికారులతో చర్చించారు.పనుల ప్రస్తుత స్థితిగతులు, ఎదురవుతున్న సమస్యలు, పనుల పూర్తికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు ఎంపీ సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

## పీఎం సూర్యఘర్ యోజన సద్వినియోగం చేసుకోవాలి

**జంపాల సీతారామయ్య**




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వియోగం చేసుకోవాలని సూచించారు సీనియర్ టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య. ఇబ్రహీంపట్నం ఏపీ సీపీడీసీఎల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సేవా సేతు అభియాన్ క్యాంప్ ద్వారా పీఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకం ద్వారా రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. అవగాహన సదస్సు ను జంపాల స్థానిక నేతలు, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే సబ్సిడీ ద్వారా ఇంటి రూఫులపై సోలార్ పలకలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వ్యవస్త ద్వారా విద్యుత్ వినియోగం ఆదా అవ్వడమే కాకుండా మిగిలిన విద్యుత్ ను డిస్కమ్ గ్రిడ్ కు అమ్మి ఆదాయాని కూడా ఆర్జించవచ్చని తెలిపారు. దీనివల్ల విద్యుత్ బిల్లును అర్హత మేరకు ప్రభుత్వ సబ్సిడీ ప్రయోజనాన్ని పొందే అవకాశం ఉంది. మొదటి 2 ఖౌజూ వరకు రూ.30,000 /ఖౌ ( మొత్తం రూ.60,000), 3ఖౌజూ సామర్థ్యం సోలార్ వ్యవస్థలకు రూ.78,000 సబ్సిడీ, మరియు అపార్ట్మెంట్ వారికి ఉమ్మడి సౌకర్యం కొరకు రూ.18000/ఖౌ ఒక్కొక్క ఫ్లాట్ కి 3ఖౌ చొప్పున గరిష్టంగా 500ఖౌ వరకు సబ్సిడీ పొందగలరు . జువీ× మరియు బ్యాంకు రుణాల వివరాలను వినియోగదారులు క్యాంప్‌లో తెలుసుకోవచ్చు.వినియోగదారుల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం సర్కిల్ లో 6, 7 మరియు 8 తేదీలలో ప్రత్యేక "సేవా సేతు అభియాన్" క్యాంప్ నిర్వహిస్తునన్నారు.కావున ఇబ్రహీంపట్నం, కొండపల్లి మరియు కంచికచర్ల సెక్షన్ ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సేవా సేతు క్యాంప్‌ను సందర్శించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, జనసేన నాయకులు అక్కల రామ్మోహనరావు (గాంధీ),కో- ఆప్షన్స్ సభ్యులు యరంశెట్టి నాని,మారాసి కృష్ణ మోహన్, విద్యుత్ శాఖ డిఈ రవిచంద్ర, ఏడిఈ గురుకిషోర్, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, కంచికచర్ల ఏఈ లు దేవినేని దుర్గాప్రసాద్, వి పవిత్ర రాణి, బి. దెబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం కార్యదర్శికి ఘన సన్మానం.

**భాస్కర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన వివేకానంద నగర్ మిత్రులు. సామాజిక సేవలో ముందుండాలని ఆకాంక్ష**



**కూకట్ పల్లి,అక్టోబర్ 6(వార్తా ప్రభ):**తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శి ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డికి వివేకానంద నగర్ మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానం చేశారు. కూకట్‌పల్లి పరిధిలోని వివేకానంద నగర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఎర్రదొడ్డి భాస్కర్ రెడ్డిని అభినందిస్తూ వివేకానంద నగర్‌కు చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు,సంఘం అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు అభినందించారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం ద్వారా సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, యువతను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన భాస్కర్ రెడ్డి తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను సన్మానించిన మిత్రులు, శ్రేయోభిలాషుల ప్రేమాభిమానాలు మరింత బాధ్యతను పెంచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాస్, షేక్ భాష, రాములు, కృష్ణ తదితరులు పాల్గొని భాస్కర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలోదివ్యాంగుడి కుటుంబానికి వంట సరుకులు అందజేత.



**జవహర్ నగర్, అక్టోబర్ 6(వార్తా ప్రభ):**కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి డివిజన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో నివాసముంటున్న సుమలత భర్త రాజు అనే దివ్యాంగుడు అనారోగ్యంతో మృతి చెంది సంవత్సరమయ్యింది. అయితే సుమలతకి ఇద్దరు పిల్లలు ఇల్లు గడవడం ఇబ్బందికరంగా మారింది. గత రెండు నెలలుగా వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని తన గోడును మెరుగు శివకృష్ణకు వెళ్ళబుచ్చుకుంది. ఇది విన్న వికలాంగుల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మెరుగు శివకృష్ణ, జవహర్ నగర్ మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజును సంప్రదించగా వారికి బియ్యం వారం రోజులు సరిపడా వంట సరుకులు ఇప్పించడం జరిగింది. మంగళవారం వికలాంగుల కాలనీలో నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లి సామాగ్రి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ తాను చెప్పిన వెంటనే ముందుకు వచ్చి తన వంతు సహాయంగా రైస్ బ్యాగ్ వారానికి సరిపడా సరుకులు ఇప్పిస్తానని అన్నారు. ఈ సరుకులు ఇప్పించినందుకు జవహర్ నగర్ మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజుకి వారి కుటుంబానికి వికలాంగుల అందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు అని శివకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ పత్రిక విలేకరులు బలగం టీవీ సీఈవో చింతల విజయ్ కుమార్, మరియు స్టార్ న్యూస్ టీవీ9 రఘు, వికలాంగుల నాయకుడు నాగరాజు, మహిళా నాయకురాలు సుగుణక్క, తదితరులు పాల్గొన్నారు.

## నరకులపాడు క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు



**రెడ్డిగూడెం, అక్టోబర్,6(వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని నరకులపాడు క్రాస్ రోడ్ వద్ద రెడ్డిగూడెం ఎస్ఐ మరియు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేసి, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని సూచించారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితరాలను కూడా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ప్రజల భద్రత కోసం వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని రెడ్డిగూడెం పోలీసులు తెలిపారు.

## బిసీనియర్ కాంగ్రెస్ నేత పోతురాజు ఏసుదాసు మృతి

**నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 06 (వార్తా ప్రభ ప్రతినిధి)** కొండపల్లి మాజీ ఎంపిటీసీ సభ్యుడు, పీసీసీ మాజీ కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతురాజు ఏసుదాసు (65) మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. నాలుగు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన విశేష సేవలందించారు. పోతురాజు ఏసుదాసు మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



బొర్రా కిరణ్ సంతాపం తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు, శ్రీనివాస్ టిడిపి మాజీ అధ్యక్షులు రామినేని రాజా, ఏసుదాసు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పేట్‌బషీరాబాద్ వార్డు సమస్యలపై ప్రత్యేక సమీక్ష

**రెసిడెన్షియల్ సంక్షేమ సంఘాలతో డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ సమావేశం**





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6, (వార్తాప్రభ) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన ఆదేశాల మేరకు, జీడిమెట్ల సర్కిల్ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని 287వ పేట్‌బషీరాబాద్ వార్డులో ఎన్‌సిఎల్ కాలనీ వేదికగా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ అధ్యక్షతన "వన్ డే ఎవ్రీ వార్డ్" కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో అధికారులు సమన్వయ భేటీ నిర్వహించారు.

**పరిష్కారమైన పనులు, పెండింగ్ సమస్యలపై ఆరా** గతంలో కమిషనర్‌కు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు అందజేసిన ఫిర్యాదులలో ఇప్పటివరకు ఎన్ని పరిష్కారమయ్యాయి, ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయి, ఇంకా ఏఏ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. వార్డు పరిధిలోని రహదారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, మురుగునీటి పారుదల సమస్యలు, దోమల నివారణ నిమిత్తం ఫాగింగ్ చర్యలు, వీధి దీపాల నిర్వహణ తదితర మౌలిక వసతులపై కాలనీవాసుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, డీఈఈ దుర్గా ప్రసాద్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డీఈఈ శివ ప్రకాష్, అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ మహేందర్, ఏఈలు గోపాల కృష్ణ, సాయి లిఖిత సేన్, టీపీఎస్ మధు, ఇన్‌ఛార్జ్ శానిటరీ సూపర్వైజర్ జిలానీ పాషాతో పాటు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం..

**సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ సహకరించడం అభినందనీయం.**
**-తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి**



**మహబూబాబాద్/ తొర్రూరు, అక్టోబర్ 06 (వార్తాప్రభ):** ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని.. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ సహకరించడం అభినందనీయమని తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఈదులకుంట తండ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ బానోత్ రజిని వెంకన్న ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను మంగళవారం ఎస్సై మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. సిసి కెమెరా ఏర్పాటుతో నేరాలు తగ్గుతాయన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసిన సర్పంచ్ రజిని వెంకన్న దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాలోతు యాకుబ్ నాయక్, వార్డు సభ్యులు భానోత్ రవి, ఎం .వీరన్న, నేతావత్ వినోద, మాలోత్ పద్మ శీను,గుగులోతు ద్వాలి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ల మైన తమ పై దురుసు గా ప్రవర్తించిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి.

- కౌన్సిలర్లమైన మా పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఇంకా ఎలా..?
- మున్సిపల్ 3,4,11 వ వార్డుల కౌన్సిలర్లు తుర్పాటి రవి, పేర్ల జంపన్న, కార్నె నాగరాజు.
- తొర్రూరు మున్సిపాలిటీలో కౌన్సిలర్ల పట్ల కమిషనర్ వ్యవహార శైలిపై ఆవేదన.




**మహబూబాబాద్/తొర్రూరు అక్టోబర్ 06 (వార్తాప్రభ)**కౌన్సిలర్లమైన మా పట్ల దురుసుగా ప్రవర్తించిన తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ 3 వార్డు కౌన్సిలర్ తూర్పాటి రవి, 4వ వార్డ్ కౌన్సిలర్ పేర్ల జంపన్న,11 వ వార్డు కౌన్సిలర్ కర్నె నాగరాజు లు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటీకి సంబంధించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల అంశం పై వినతిపత్రం సమర్పించేందుకు కమిషనర్‌ను కలవడానికి వెళ్ళామని.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని వార్డు కౌన్సిలర్లమైన మాకు కూడా లబ్ధిదారుల గురించి తెలుసని ఆ విషయంలో మా సహకారం కూడా తీసుకుంటే బాగుంటుందని మేము అనుభవిస్తున్న సమస్యను వివరించేందుకు వెళ్లిన కౌన్సిలర్ల మైన మమ్ములను కూర్చోమని అనడం మాట దేవుడెరుగు కానీ మా సమస్యను పూర్తిగా వినకుండా ఇది ఎమ్మెల్యే సిఫార్సు/లిస్ట్ ప్రకారం జరుగుతుందని... ఎమ్మెల్యే చెప్పిన విధంగానే చేస్తానని నిర్మోహమాటంగా చెప్పడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. ఇదేమని ప్రశ్నించగా మీరు ఎవరికి ఫిర్యాదు చేస్తారో చేసుకోండి కలెక్టర్ కి చేస్తారా..? మీకు నచ్చిన విధంగా చేసుకోండి అంటూ మునిసిపల్ కమిషనర్ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. ప్రజలు ఓట్లేసి గెలిపించిన కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిలర్ ను కలిసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు వినతిపత్రాలు ఇవ్వడం నేరమా...? అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కౌన్సిలర్ల ను అవమానించే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత కౌన్సిలర్లు గా ఉన్న తమ పట్ల జరిగిన ఈ వ్యవహారం తమను తీవ్రంగా బాధించిందని, ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉందని అన్నారు. కౌన్సిలర్ల పరిస్థితి ఇక ఇలా ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఇంకా ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. ఎమ్మెల్యే సిఫార్సులు లేదా ఇతర పరిపాలనా నిర్ణయాలు ఏవైనా ఉంటే వాటికి సంబంధించిన లిఖితపూర్వక వివరాలు, నిబంధనలు, ప్రాధాన్యతా క్రమం ప్రజాప్రతినిధులకు స్పష్టంగా తెలియజేయాలని వారు కోరారు. ప్రజా సమస్యలపై ప్రశ్నలు అడిగే హక్కులు వినతిపత్రాలు సమర్పించే హక్కును కౌన్సిలర్లు వినియోగించుకుంటారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అధికారిలా వ్యవహరించడం లేదని ఒక అధికార పార్టీ కార్యకర్తలా ప్రవర్తిస్తున్నాడని ఈ ఘటన పై ఉన్నతాధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్పందించి కౌన్సిలర్ల పట్ల దర్శక ప్రవర్తించిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల తొర్రూరు మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి 9 మంది కౌన్సిలర్లము అయినా మేము మా కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# సెరిబ్రల్ పాల్సీ (బుద్ది మాంద్యం) ఉన్న వారికి ఉచిత వైద్య సేవలు

**మిత్ర హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య శిబిరం**







**విజయవాడ :అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సెరిబ్రల్ పాల్సీ (బుద్ది మాంద్యం) తో బాధపడుతున్న చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు, సరైన చికిత్సా మార్గదర్శకాలు అందించేందుకు మిత్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేదీన ప్రత్యేక వైద్య సేవలను నిర్వహించినట్లు ప్రముఖ పీడియాట్రిషన్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. కె. దుర్గా నాగరాజు మంగళవారం నాడు సూర్యారావు పేట హాస్పిటల్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ క్యాంపు నందు సెరిబ్రల్ పాల్సీ, నడవలేని వారికి నడకలో వ్యత్యాసం ఉన్న చిన్నారులకు, కాలు, చెయ్యి వంకర కలిగిన పిల్లలకు, పుట్టుకతో అంగవైకల్యం ఉన్న చిన్నారులకు అక్టోబర్ 6 వ తేదీన రిజిస్ట్రేషన్ పొందిన అందరికి తగిన వైద్య చికిత్సలు మరియు అవసరం ఉన్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత సర్జరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెరిబ్రల్ పాల్సీ అనేది చిన్నారుల కదలికలు, కండరాల నియంత్రణ, సమతుల్యత, శారీరక అభివృద్ధిపై ప్రభావం చూపే పరిస్థితి. ప్రతి చిన్నారిలో దీని ప్రభావం వేర్వేరుగా ఉండవచ్చు. సరైన సమయంలో సమస్యను గుర్తించి, అవసరమైన వైద్య చికిత్స, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ తదితర సేవలను అందించడం ద్వారా పిల్లల రోజువారీ జీవన నైపుణ్యాలను మెరుగుపరచేందుకు సహాయపడవచ్చునని తెలిపారు. ఈ నేపథ్యంలో మిత్ర హాస్పిటల్‌లో నిర్వహించే వైద్య సేవల్లో సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న చిన్నారులకు వైద్యుల ద్వారా ప్రాథమిక పరీక్షలు, ఆరోగ్య పరిస్థితి అంచనా, చికిత్సకు సంబంధించిన సూచనలు మరియు అవసరమైన తదుపరి వైద్య సేవలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నట్లు డా. కె. దుర్గా నాగరాజు తెలిపారు. అలాగే చిన్నారుల కదలికలు, కండరాల స్థితి, నడక, మాటతీరు, శారీరక అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించి, అవసరాన్ని బట్టి సంబంధిత వైద్య నిపుణుల సేవలు పొందే విధంగా తల్లిదండ్రులకు మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ వైద్య సేవలను సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మిత్ర హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ యూరాలజిస్ట్ డా. ఎమ్. సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యలను నిర్లక్ష్యం చేసిన యెడల యూరాలజీ కి చెందిన సమస్యలు కూడా సంభవించ వచ్చునని పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో డాక్టర్ రవికుమార్ , డాక్టర్ వర్షిని ఫిజియో థెరపిస్టులు,మరియు ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

**జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో అధికారుల సమీక్షా సమావేశం**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6, (వార్తాప్రభ) :** జీడిమెట్ల సర్కిల్-55 (కుత్బుల్లాపూర్ జోన్) పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయడం, ఆదాయ వనరులను మెరుగుపరచడంపై రెవెన్యూ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని వాణిజ్య భవనాలు, ముఖ్యంగా ప్రైవేట్ హాస్టళ్లు, వాస్తవ విస్తీర్ణం కంటే తక్కువగా అంచనా వేసిన ఆస్తులను గుర్తించి వాటి వివరాలను సరిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

**తక్కువగా నమోదైన ఆస్తుల సవరణ, చట్టాలపై అవగాహన** క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు చేపట్టి తక్కువ పన్ను చెల్లిస్తున్న ఆస్తులను రీ-అసెస్మెంట్ చేయాలని, బకాయిలు లేకుండా వసూళ్లు వేగవంతం చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. అలాగే పన్ను వసూళ్లు, నియమ నిబంధనలకు సంబంధించిన చట్టాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు పి. ఉదయ్ కుమార్, కె. సునీత, ఆర్. గిరి బాబు, సూపరింటెండెంట్ కె. జవహర్‌లాల్‌తో పాటు సర్కిల్ పరిధిలోని పన్ను ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## బీఎల్‌సీ పథకం మళ్లీ అందుబాటులోకి వచ్చింది



. **విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు బీఎల్‌సీ పథకం ద్వారా రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. స్థానిక64వ డివిజన్ కండ్రికలో బిఎల్సీ స్కీం పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొండా ఉమా శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మరోసారి బీఎల్‌సీ పథకం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నామనడానికి బీఎల్‌సీ పథకం అమలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విమర్శించిందని, అయితే ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీల అమలుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులకు పెంచిన పింఛన్‌ను అమలు చేసి, సామాజిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు కె. రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాబు,పొన్నంగిరి శేషగిరిరావు, వింజమురి సతీష్ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో అభివృద్ధి- సంక్షేమం

**బిజెపి పట్టణ అధ్యక్షురాలు తమ్మినైనా మాధురి**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** భారతదేశంలో ఉన్న ప్రజల అందరి సంక్షేమం మరియు అభివృద్ధి (సబ్ కా వికాస్) ప్రధాని నరేంద్ర మోడీ యొక్క లక్ష్యమని పేర్కొన్నారు బిజెపి పట్టణ అధ్యక్షురాలు తమ్మినైనా మాధురి సుదిష్ణ. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 187 వ బూత్ లో స్థానిక బిజెపి నాయకురాలు దాము భవాని ఆధ్వర్యంలో గడప గడపకు బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందించారు. గత 12 సంవత్సరాలలో దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన బహుముఖ అభివృద్ధి, అంతర్జాతీయంగా భారతదేశ పేరు ప్రతిష్ఠలు పెంపొందించే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు అందిస్తున్నట్లు వివరించారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దూసుకెళ్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు, సేనాపతి నాగమణి మ,రేగళ్ళ రఘునాద్ రెడ్డి,యుగంధర్,సారథి, రమేష్,శివాజీ, నరసింహా రావు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్‌పై ప్రత్యేక అవగాహన శిబిరం

**కంకిపాడు సెప్టెంబర్ (వార్తా ప్రభ, ప్రతినిధి)**ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై ప్రజలకు అవగాహన -- సబ్సిడీలు, రుణ సౌకర్యాలపై అవగాహన సదతను నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. స్థానిక విలేకరులతో విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూగృహాలపై సోలార్ రూఫ్‌టాప్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏపీసీపీడీసీఎల్ గుణదల ఆపరేషన్స్ సబ్-డివిజన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో పంటకాలువ రోడ్డులో నాగార్జున హాస్పిటల్ ఎదురుగా ఉన్న బి.పి.సి.ఎల్. పెట్రోల్ బంక్ వద్ద ఈ శిబిరం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, బ్యాంకర్లు, అధీకృత సోలార్ వెండర్లు పాల్గొని ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించనున్నారు. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు సంబంధించిన అర్హతలు, కేంద్ర ప్రభుత్వ సబ్సిడీలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకు రుణ సౌకర్యాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు పూర్తి వివరాలను అధికారులు తెలియజేస్తారు. సౌర విద్యుత్‌ను ప్రోత్సహించడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రజలు తమ వంతు సహకారం అందించవచ్చని తెలిపారు. కంకిపాడు ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరాన్ని సందర్శించి సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాల్సిన వారు అవగాహన శిబిరానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్ఎంపీ, పీఎంపీల కమిటీ నివేదికను వేగవంతం చేయండి

**-మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఆర్ఎంపీ వైద్యుల వినతి**



**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను వేగవంతం చేయాలని కోరుతూ ఆర్ఎంపీ వైద్యులు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కలిశారు. గుడివాడ నియోజకవర్గానికి వచ్చిన మంత్రిని స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆరు దశాబ్దాలుగా ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను చట్ట పరిధిలోకి తీసుకురావాలని, 8 నెలల క్రితం ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను జాప్యం లేకుండా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తమ ఉనికి కోసం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అండగా నిలుస్తున్నారని వైద్యులు మంత్రికి తెలిపారు. దీనికి మంత్రి స్పందిస్తూ జొన్నపాడులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగం ద్వారా విషయం విన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ ఇన్చార్జి అధ్యక్షుడు సాగిరాజు ఉదయ భాస్కరరాజు, ఎఫ్ఎఫ్ ఎంపీఏ ఏపీ గౌరవ అధ్యక్షుడు కోలా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి గుదే నాగ చంద్రశేఖర్, ఏరియా అధ్యక్షుడు పంగా ఎర్రన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో వడ్డె ఓబన్న 180వ వర్ధంతి



**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక సుందరయ్య భవనంలో వడ్డె ఓబన్న 180వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర నాయకురాలు తమ్మిశెట్టి నాగ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కోశాధికారి సిహెచ్ శివ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ వడ్డె ఓబన్న ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపిన త్యాగమూర్తి అని, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం ఘనమైనదని అన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా తిరుపతి, ఎం. కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వీకేఆర్ & వీఎన్బీ విద్యార్థికి రూ. 9.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం



**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ వీకేఆర్ & వీఎన్బీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఈసీఈ విభాగ విద్యార్థి గుండ్రు చరణ్ తేజ ఘనత సాధించారు. ఏలియేషన్ సంస్థలో రూ.9.6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి వేములపల్లి కోదండ రామయ్య, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా.ఎస్.హెచ్.వి.ప్రసాదరావు చరణ్ తేజను అభినందించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. నూనె ధనుంజయరావు మాట్లాడుతూ.. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం రాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగం -- వరుణ జపం

**- డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు**





**పెద్దాపురం,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలను అందిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సమృద్ధిగా వర్షాలు కురవడం ఎంతో అవసరమని, రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగం, వరుణ జపం కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో నిర్వహించిన వరుణ యాగం,వరుణ జపం కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో కలిసి తుమ్మల రామస్వామి బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులకు సాగునీరు పుష్కలంగా లభించి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వరుణ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రకృతి అనుకూలించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర సుభిక్షం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం శుభపరిణామమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షులు రావులపర్తి విజయ్తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు, వేద పండితులు,భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు ఇంటి వద్దకే నాణ్యమైన వైద్యం

**-267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**





**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గుడివాడ నియోజకవర్గం జనార్ధనపురం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా నిర్మించిన 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ - విలేజ్ హెల్త్ క్లినిక్ లను మంత్రి మంగళవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రానికి 10,032 క్లినిక్ లు మంజూరు కాగా గతంలో 3,105 మాత్రమే పూర్తయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 1,150 కోట్ల నిధులు తెచ్చి నిర్మాణాలు వేగవంతం చేశామని తెలిపారు. డిసెంబర్ నాటికి 2,700, వచ్చే మార్చి నాటికి 4,500 క్లినిక్ లను పూర్తి చేస్తామన్నారు. ప్రతి క్లినిక్ లో రక్తపోటు, మధుమేహం, మాతా- శిశు ఆరోగ్యం, టెలిమెడిసిన్ ద్వారా స్పెషలిస్ట్ సలహాలు, ఉచిత మందులు అందుతాయని చెప్పారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని, జనవరి 1 నుంచి ప్రతి పౌరుడి హెల్త్ డేటాను డిజిటల్ గా భద్రపరుస్తామని అన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో 42 క్లినిక్ లు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్యారాక్వాట్‌పై పూర్తిగా నిషేధం

- అనుమతులు లేని బయో ఉత్పత్తులు,పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు

**నందిగామ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పురుగుమందులు మరియు ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణాలలోపురుగుమందులు, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు, స్టాక్ బోర్డులు తదితరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన మరియు అనుమతించబడిన వ్యవసాయ ఉత్పత్తులు మాత్రమే విక్రయించాలని వ్యాపారులకు సూచించారు.కొన్ని దుకాణాలలో పురుగుమందులు మరియు బయో ఉత్పత్తుల నమూనాలను కూడా అధికారులు సేకరించారు. సేకరించిన నమూనాలను నిబంధనల ప్రకారం పరీక్షలకు పంపించి, వాటి నాణ్యత మరియు ప్రమాణాలను పరిశీలించనున్నట్లు అధికారులుతెలిపారు. అనుమతి లేని బయో ఉత్పత్తులు,బయో పురుగుమందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని అధికారులు స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అనుమతినమోదు లేని ఉత్పత్తులను విక్రయించినట్లు గుర్తించిన పక్షంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా ప్యారాక్వాట్ కు సంబంధించి అమలులో ఉన్న నిషేధ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలనిదుకాణదారులను ఆదేశించారు. నిషేధిత లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పురుగుమందులను నిల్వ ఉంచడం, విక్రయించడం చేసినట్లయితే చట్టపరమైన




చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు కూడా అనుమతిలేనిబయో ఉత్పత్తులు,నకిలీనాసిరకం పురుగుమందులు లేదా నిషేధిత ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా, లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలలో ఐ.కె. శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్, నందిగామ మరియు జి. నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారులపై నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# ఏ.పి.ఎస్.ఆర్.టి.సి జైభీమ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్తిపాటి

- ప్రధాన కార్యదర్శి బి.వి.ఎస్.ఎన్.నారాయణ
- ఏపిపిటిడి/ఏ.పి.ఎస్.ఆర్.టి.సి జైభీమ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**విజయవాడ(జి.కొండూరు),అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఏపిపిటిడి/ ఏ.పి.ఎస్.ఆర్.టి.సి జైభీమ్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నంబర్:286/ 2023) రాష్ట్ర అధ్యక్షులుగా ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.విజయవాడ లోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం జైభీమ్ అసోసియేషన్ ప్రథమ మహాసభ జరిగినది.సభ గౌరవ అధ్యక్షుల నిషార్ యాసిన్ ఖాన్ సమక్షంలో రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి, ప్రధాన కార్యదర్శిగా బి.వి. ఎస్. ఎన్.నారాయణ, కోశాధికారి ఎస్.ఎల్.రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. వి. జి .రెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా యం.డి.సిరాజీద్దీన్, రాష్ట్ర ప్రచార సెక్రటరీ యమ్.జయరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి .ఎన్. భూషణం చౌదరి నియామకమయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది.

**ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతాం: ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి..** కొత్తగా మాకు ఈ అవకాశం ఇచ్చిన జైభీమ్ అసోసియేషన్ కార్యకర్తలకు ముందుగా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి,బి.వి.ఎస్.ఎన్.నారాయణ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం కిరణ్ బుజ్జి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఎలక్ట్రికల్ బస్సులు సంస్థ కొనుగోలు చేసి నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి (ఫ్రీ స్కీమ్) పథకం విజయం వంతం చేయడానికి సంస్థకు సుమారు 15000 మంది ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పాత పద్ధతి లోనే రిఫరల్ హాస్పిటల్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. వచ్చే సిసిఎస్ ఎన్ని కల్లో జై భీమ్ అసోసియేషన్ పోటీ చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పి.ఆర్.సి కమిటీ ని నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి అసోసియేషన్ నూతన కమిటీ ధన్యవాదములు తెలియజేశారు.

# కొండపల్లి ప్రజలకు నిరాశేనా...?

- గత సంవత్సరం విజయ నర్తనం తో కొండపల్లిలో పండగ వాతావరణం
- ఈ ఏడాది ఉత్సవాలపై నేటికీ రాని స్పష్టత
- ఎమ్మెల్యే వసంత, ఎంపీ కేశినేని చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి






**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక పవిత్ర సంగమం వద్ద కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ పేరుతో ఈ ఏడాది నిర్వహించనున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలపై సందిగ్ధం నెలకొంది. ఈ నెల 11 నుంచి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పవిత్ర సంగమం వద్ద జరగనున్న ఉత్సవ్ పై నేటికీ స్పష్టత లేదు. విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ ఉందా? లేదా? అనే విషయాన్ని మున్సిపల్ అధికారులు తేల్చి చెప్పలేకపోతున్నారు. ఈ ఏడాది విజయవాడ ఉత్సవ్ పేరుతో నగరంలో భారీ ఎత్తున శరన్నవరాత్రులు నిర్వహించనున్న నేపథ్యంలో పవిత్ర సంగమం వద్ద ఉత్సవాలను నిలిపివేసే అవకాశం ఉందని ప్రజలు అనుమానిస్తున్నారు.

**గత ఏడాది అత్యంత వైభవంగా..** కృష్ణా - గోదావరి నదుల అనుసంధాన ప్రాంతమైన ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ పేరుతో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను గత ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ అధికారులు, నాయకులు, సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రత్యేక వేదికపై కళాకారులు వైవిధ్యమైన జానపద నృత్యాలు, సాంప్రదాయ కళారూపాలు, శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. 400 ఏళ్ల నాటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన కొండపల్లి బొమ్మల విశిష్టతను చాటడమే కాకుండా పర్యాటకాన్ని పెంపొందించడం, దసరా శోభను తెచ్చేందుకు ఉత్సవాలు నిర్వహించారు. కొండపల్లి ప్రాంత సంస్కృతిని, ప్రత్యేక సంగీత శైలిని ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు సాగాయి. కళాకారులు సాంప్రదాయ వస్త్రధారణతో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దసరా పండుగ వాతావరణంలో జరిగిన ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఇబ్రహీంపట్నం చుట్టు పక్కల గ్రామాలు, విజయవాడ నగరం నుంచి ప్రేక్షకులు వేలాదిగా తరలివచ్చారు. విజయ దశమి రోజు కృష్ణానదిలో తెప్పోత్సవం కనుల పండువగా సాగింది. మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ప్రత్యేక శ్రద్ధతో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఆధ్వర్యంలో కృష్ణమ్మ ఒడిలో.. ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండపల్లి బొమ్మల విశిష్టత, తెలుగు సంస్కృతిని చాటి చెప్పేలా ఈ 'విజయ నర్తనం' మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.

# వైసీపీ నేత మురళిరెడ్డి మృతి

**-నివాళులర్పించిన మాజీ మంత్రి కొడాలి నాని**



**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** నందివాడ మం॥ అనమనపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు గుంటక మురళిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొడాలి నాని హుటాహుటిన అనమనపూడి చేరుకుని మురళిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మురళిరెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ.. మురళిరెడ్డి మృతి నందివాడ మండలంలో పార్టీకి తీరని లోటని, కష్టకాలంలో పార్టీ కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రాంప్రసాద్, కసుకుర్తి బాబ్జి, గొర్ల శీను, పెయ్యల ఆదాం, మట్టా జాన్ విక్టర్, తోట నాగరాజు, కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఫెస్ట్‌లో విద్యావికాస్ ప్రభంజనం

**-8 విభాగాల్లో 16 బహుమతులు**




**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ ఫెస్టివల్‌లో విద్యావికాస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. 10 విభాగాల్లో పాల్గొని 8 విభాగాల్లో 16 మంది విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకున్నారు.ఇంగ్లీష్ వ్యాసరచనలో కోపూరి హాసిని ద్వితీయ, తెలుగు వ్యాసరచనలో పెద్ద జాహ్నవి ద్వితీయ స్థానం సాధించారు. తెలుగు ఎలోక్యూషన్ లో పెద్ద జాహ్నవి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. జానపద నృత్యంలో రాజులపాటి సాన్విక, మోహన్ కార్తిక్ ద్వితీయ స్థానం, శాస్త్రీయ నృత్యంలో నంగెడ్డ సంజన బృందం తృతీయ స్థానం, ఫ్యాన్సీ డ్రెస్ లో రెడ్డి ధన్విన్ తేజ ప్రథమ స్థానం సాధించారు. విజేతలను అభినందిస్తూ మంగళవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, హెడ్మాస్టర్లు చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, పి.డి.ఆశీర్వాదం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పైడమ్మ ఆలయంలో వరుణ యాగం

**- పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్.**



**పెడన,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలోని శ్రీ పైడమ్మ తల్లి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం వరుణ జపం వరుణ యాగం కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ దేవుని ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి మన నియోజకవర్గ రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే పెడన నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని శ్రీ పైడమ్మ తల్లిని ప్రార్థించారు.ఈ కారర్యక్రమం లో ఆసాది తోట వెంకట రామారావు యక్కల శ్యామలయ్య ఆలయ ఈ ఓ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో "బాల ప్రియ అవార్డు" గద్వాల సోమన్నకు




**కర్నూలు,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న ఈ నెల 10వ తేదిన "బాలప్రియ" అవార్డు అందుకోనున్నారు.బాలసాహిత్యంలో శతాధిక గ్రంథాలు ముద్రించడమే కాకుండా పలు చోట్ల వాటిని ఆవిష్కరించి,తనదైన రీతిలో బాల గేయ సాహిత్యంలో అవిరళ కృషి చేసినందుకు గానూ ఈ అవార్డు ఇస్తున్నట్లు చీఫ్ ప్యాట్రన్ బాల గోకులం శ్రీ ఆకెళ్ళ వెంకట సుబ్బారావు మరియు బాలగోకులం వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ బాలసాహిత్యవేత్త,శ్రీమతి ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి గారలు ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ మరియు బాల గోకులం బాల సాహిత్య సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఆ సంస్థ పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఈ "బాల ప్రియ" అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందజేసి బాలగేయ బ్రహ్మ సోమన్నను వారి విశేష కృషికి సత్కరించనున్నారు.అవార్డు ను స్వీకరించనున్న సోమన్నను తోటి ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు, సాహితీ మిత్రులు అభినందించారు.

# సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్ట్ దుర్మార్గం




**గుడివాడ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** నందివాడ మండలం జనార్ధనపు రంలో ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు ఆశా వర్కర్ల సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న సీఐటీయూ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని సీఐటీయూ పట్టణ కార్యదర్శి సిహెచ్ శివ నాగమల్లేశ్వరరావు ఖండించారు. అరెస్ట్ చేసిన నాయకులను ఎక్కడికి తీసుకెళ్లారో కూడా తెలియదని, ప్రజాస్వామ్యంలో సమస్యలు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంతో కరెంట్ బిల్లులను సున్నా చేసుకోండి

- విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర
- మైలవరంలో మూడు రోజుల ప్రత్యేక "సేవా సేతు అభియాన్" క్యాంపెయిన్
- మూడు రోజుల క్యాంపెయిన్ ను ప్రారంభించిన టి.రవిచంద్ర
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.సుధాకర్ ఆధ్వర్యంలో పథకంపై విస్తృత ప్రచారం
- వినియోగదారులకు అందుబాటులో వెండర్లు
- ప్రారంభమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ












**మైలవరం,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంతో కరెంట్ బిల్లులను సున్నా చేసుకోవచ్చు అని ఏపి సి పి డి సి ఎల్ విజయవాడ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. రవిచంద్ర అన్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం ఆవరణ లో ఆపరేషన్ సబ్ డివిజన్ మైలవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.సుధాకర్ ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక "సేవా సేతు అభియాన్" క్యాంపెయిన్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిధిగా విజయవాడ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర విచ్చేసి క్యాంపెయిన్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఏపి సి పి డి సి ఎల్ సౌజన్యంతో అక్టోబర్ 6, 7, 8 తేదీలలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం పై ఇప్పటికే ప్రజలకు విస్తృత స్థాయి లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలియజేశారు.ఈ క్యాంపెయిన్ యొక్క ముఖ్య ఉద్దేశం గృహ వినియోగదారులకు సౌరశక్తి ప్రయోజనాలను నేరుగా చేరవేయడం మరియు వారి ఇళ్లను స్వయం సమృద్ధ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మార్చడమేనన్నారు. అలాగే పిఎం సూర్యఘర్ యోజన పథకంతో సామాన్య మధ్యతరగతి, పేద ప్రజలకు ఉచితంగా విద్యుత్ అందించేందుకు సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి పొల్యూషన్ లేకుండా ఎలాంటి జబ్బులు రాకుండా ఆరోగ్యకరమైన విద్యుత్తు ను అందించేందుకు ప్రభుత్వం సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుతో అదనపు ఆదాయం:** గృహ విద్యుత్ వినియోగదారులు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసుకుంటే అదనపు ఆదాయం వస్తుందని ఈఈ రవిచంద్ర తెలిపారు తెలిపారు.3 కిలో వాట్స్ వాడుతు న్నట్లయితే ఐదేళ్లలో పెట్టిన పెట్టుబడి వస్తుందని, ఆ తర్వాత ఫ్రీ కరెంటు లభిస్తుందని అన్నారు.

**దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు:** భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒక సంవత్సరానికి కోటి గృహాలకు సోలార్ కనెక్షన్లు టార్గెట్ పెడితే, ఇప్పటివరకు 58 లక్షల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈఈ తెలియ జేశారు.మన విజయవాడ రూరల్ డివిజన్ పరిధిలోని మూడు నియోజకవర్గాలు మైలవరం, నందిగామ,జగ్గయ్యపేట నియోజక వర్గం కలిపి ఈ సబ్సిడీ పథకం కింద 3500 మంది ఇప్పటివరకు తమ గృహాలకు సోలార్ ప్యానల్స్ పెట్టుకున్నారని తెలిపారు.వీరు సుమారు 12 మెగావాట్ల పవర్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఎవరైతే పేదవారు అనగా ఎస్సీ ఎస్టీ వారికి ఇప్పటివరకు 4000 మంది గృహలకు సోలార్ కనెక్షన్స్ ఇవ్వడం జరిగిందని,దీంతో సుమారు 8 మెగావాట్ల పవర్ జనరేట్ చేస్తున్నామని, ఓవరాల్ గా రూరల్ డివిజన్ పరిధిలో 20 మెగావాట్ల పవర్ ఉత్పత్తి అవుతుందని తెలియజేశారు.

**సోలార్ సిస్టమ్స్ వల్లే "సూపర్ ఎల్ నినో" ని తట్టుకొని నిరంతరాయంగా కరెంట్ ఇవ్వగలుగు తున్నాం:** సూపర్ ఎల్ నినో వల్ల జల విద్యుత్ సరఫరా జీరో కి పడిపోయిందని, అక్టోబర్ లో కూడా మే నెలలో వచ్చే ఎండలు తలపిస్తున్నాయని, అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా కరెంటు ఇస్తున్నామంటే అది కేవలం పెద్ద ఎత్తున సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడం వల్లే సాధ్యపడిందని అన్నారు.ఈ పథకం కారణంగా గృహ అవసరాలకు,అగ్రికల్చర్ అవసరాలకు కరెంటు ఇస్తున్నామంటే సోలార్ కనెక్షన్లు పెట్టడం వల్లే సాధ్యమవుతుందన్నారు.

**వినియోగదారులకు అందుబాటులో వెండర్లు:** సోలార్ కనెక్షన్ కోసం వచ్చే వినియోగ దారులకు వివిధ కంపెనీలకు చెందిన వెండర్లు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. ఏపిఎస్ గ్రూప్స్ సోలార్ పవర్ ప్రతినిధి సందీప్, నేషనల్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రికల్స్ ప్రతినిధి గోపి కౌశిక్, సాక్షి సోలార్ ప్రతినిధి కిరణ్, ఏ ఆర్ కె ఎ సోలార్ ప్రతినిధి మధు వారి వారి కంపెనీలకు చెందిన సోలార్ ప్యానల్స్ ఏ విధంగా పనిచేస్తా యి, వారంటీ, వ్యాలిడిటీ,నాణ్యత ప్రమాణాలు గురించి వినియోగ దారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిస్తున్నారు.దరఖాస్తు చేసుకున్న తదుపరి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.మొదటిరోజు క్యాంపెయిన్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో మైలవరం ఏఈ రమేష్ బాబు, జి.కొండూరు ఏఈ షఫీ, గణపవరం ఏఈ రామ్మోహన్ రావు ఆపరేషన్ సబ్ డివిజన్ మైలవరం పరిధిలోని వివిధ మండలాల ఏఈ లు, లైన్ మన్ లు,ఏపిఎస్ గ్రూప్స్ సోలార్ పవర్, నేషనల్ ఇండస్ట్రి యల్ ఎలక్ట్రికల్స్ (ఎన్ ఐ ఇ ), సాక్షి సోలార్,ఏ ఆర్ కె ఎ సోలార్ సిబ్బంది, ఏపి సీపీడీసీఎల్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నా రు.

### రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు భారీ సబ్సిడీ:

–డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.సుధాకర్

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ప్రభుత్వం భారీ సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ లో ఒక కిలోవాటుకు రూ.30,000లు, 2 కిలో వాట్లకు రూ.60,000 లు అదే 3 కిలోవాట్లకు రూ.78000 లు చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని వెల్లడించారు.బ్యాంకు లు అతి తక్కువ 7శాతం వడ్డీతో 90 శాతం వరకు ఋణం ఇస్తున్నాయని సుధాకర్ తెలిపారు. మూడు రోజుల క్యాంపెయిన్ ను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చిన్న ఆగిరిపల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం

- ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఆగిరిపల్లి,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా వైద్యాధికారి యు. శోభ, డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి, ప్రోగ్రాం ఆఫీసర్ నరేంద్రకృష్ణ, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, సీహెచ్ఓ భాస్కర్‌రావు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఈఈ శోభనాచలపతి రావు, డీఈఈ కమలకిషోర్, ఏఈఈ ఎన్. వాసుదేవరావు, టీడీపీ మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పీఏసీఎస్ అధ్యక్షుడు పల్లగాని గంగాధర్ (స్వామి), శోభనపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నలజాల హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి రామాంజనేయకుమార్ పాల్గొన్నారు. సచివాలయ కార్యదర్శి కె. ప్రియకుమార్, సచివాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# 20వ ఏషియన్ గేమ్స్ పతక విజేతలకు ఘన స్వాగతం

**విజయవాడ/నూజివీడు, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** 20వ ఏషియన్ గేమ్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు విజయవాడ విమానాశ్రయంలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. 20వ ఏషియన్ గేమ్స్‌లో రెండు రజత పతకాలు, అలాగే 2026 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్ (వోల్గా ఆర్చరీ అకాడమీ, విజయవాడ) విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అదేవిధంగా 20వ ఏషియన్ గేమ్స్ కాంపౌండ్ పురుషుల విభాగంలో వ్యక్తిగత కాంస్య పతకం, టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించిన తిరుమూరు గణేష్ మణిరత్నం కూడా విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవెన్యూ మంత్రి, అనగాని సత్యప్రసాద్, నూజివీడు తెలుగుదేశం పార్టీ నాయకులు, రావిచెర్ల మాజీ సర్పంచ్, మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ సత్యనారాయణ , వోల్గా ఆర్చరీ అకాడమీ అర్చర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో విజేతలకు ఘనస్వాతం పలికారు. ఈ సందర్భంగా పతక విజేతలకు పూలమాలలు వేసి, పుష్పవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొలుసు పార్థసారథి, సత్యప్రసాద్, కాపా శ్రీనివాస రావు ఇరువురు క్రీడాకారులను శాలువాలతో, పుష్పమాలలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, భారతదేశానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోషకాహార ప్రదర్శనకు విశేష స్పందన

- 30 ఏళ్ల సేవకు ఘన సత్కారం





**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** మద్దాయిగుంట అంగన్‌వాడీ–2 కేంద్రంలో అంగన్‌వాడీ ఉత్సవ్––సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్లు కే. శ్యామల, కే. ధనలక్ష్మి, బి. పద్మావతి, ఆయాలు అప్పలనారాయణమ్మ, లక్ష్మి ఆధ్వర్యంలో రాగి పకోడీ, రాగి లడ్డు, రాగి జావ, రాగి వడియాలు, మునగాకు పొడి, వేరుశనగ చిక్కీలు, బాలామృతం లడ్డూలతో పాటు పాలతో తయారు చేసిన పోషకాహార వంటకాలను ప్రదర్శించారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు టీ. నాగరాజు, నూజివీడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వజ్జా రామారావు వంటకాలను రుచి చూసి అభినందించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను నాగరాజు కొనియాడారు. అంగన్‌వాడీ టీచర్ల సేవలను మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం యువరాజు అభినందించారు. గ్రామంలో 30 ఏళ్లుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను నాగరాజు, వజ్జా రాము, మాజీ సర్పంచ్ వద్దాది త్రినాథరావు ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. రాము సహకారంతో చిన్నారులు, తల్లులకు స్వీట్లు, లడ్డూలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబ ఆరోగ్య భద్రతకు భరోసా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

- ప్రాథమిక వైద్యం, మందులు, ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- మైలవరం వీహెచ్‌సీ ని వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వైద్య సదుపాయాల బలోపేతమే లక్ష్యం





**మైలవరం,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** ప్రతి కుటుంబ ఆరోగ్య భద్రతకు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు భరోసా కల్పిస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.మంగళవారం మైలవరం పట్టణంలోని స్వర్ణ సచివాల యం–3 ఆవరణలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ –విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ డీఎంహెచ్‌వో ఎ.శ్రావణబాబు తదితరులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని ఆరోగ్య ఆంధ్ర సాకారానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభంగా అందించడంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలకపాత్ర



పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజలు తమకు సమీపంలోనే అందుబాటులో ఉన్న ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు ఉచితంగా మందులు, అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు అందిస్తున్న ట్లు తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో భాగస్వామ్యులై ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ మద్ది వెంకన్న, ఎంపీడీవో యమ్.మౌనిక, తహశీల్దార్ అబ్దుల్ దరియా, లంక లితీష్,స్థానిక అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు.స్వామి వారి దర్శనానికి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ్ వరప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు సాదర స్వాగతం పలికారు.నాగపుట్టలో పాలుపోసి గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని,దేవేరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.మంత్రి రవీంద్రకు అర్చకులు వేద ఆశీస్సులు అందించిన అనంతరం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాద్ రావు ఆయనకు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలు అందజేశారు.

# ప్రతిదీ అవగాహన ముఖ్యం

-సైబర్ క్రైమ్ తో మోసపోకండి -ఎస్ఐ అర్జున రాజు



**విస్సన్నపేట,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎస్ ఐ అర్జునరాజు సైబర్ క్రైమ్ ద్వారా అక్కచెల్లెమ్మలు, అవ్వ తాతలు అన్నదమ్ములు మోసపోతున్నారని ఫోను ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతి విషయంలోనూ ఆచితూచి అవగాహనతో అడుగు వేయాలన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని డ్రగ్ వినియోగం నిషేధమని కొనుగోలు అమ్మకాల సమాచారం తెలిసిన వారు తెలియ జేస్తే వారికి ప్రత్యేక బహుమతులు అందిస్తామని సమాచారాన్ని అందించిన వారి చిరునామా గుప్తంగా ఉంచుతామని చెప్పారు. ఫోన్ లో ఉన్న ప్రతి లింకును ఓపెన్ చేయకూడదని ఆన్లైన్ కొనుగోలు యాప్ లు లో శ్రేష్టమైన వాటిలలోనే కొనుగోలు చేయాలని అది కూడా టూపే ప్రక్రియ అయితే మంచిదని చెప్పారు. మీరు సంపాదించే ప్రతి ఒక్కరూపాయి పై మీ కష్టం ఉంటుందని ఈజీగా బటన్ నొక్కి భారీగా నష్టపోవద్దని అవగాహనతో ముందుకు వెళ్లాలని చెప్పారు. కుటుంబ సభ్యులు వివరాలు చెప్పి తాము బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని ఓటిపి చెప్పమని ఏటీఎం కార్డు గడువు ముగిసిందని నమ్మించి మోసం చేసేందుకు ముందుకు వచ్చే వారి మాటలు నమ్మవద్దని ఆయన చెప్పారు.

# పెద్దాపురం పట్టణ అభివృద్ధికి రూ.21 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన

- పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి
- కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు

**పెద్దాపురం,అక్టోబర్ 6 (వార్తాప్రభ) :** పెద్దాపురం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తరపున అహర్నిశలు కృషి చేస్తున్నామని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. పెద్దాపురం పట్టణంలోని స్థానిక రామారావుపేటలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ నిధులతో సుమారు రూ.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పార్కుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెద్దాపు రం కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. పట్టణంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పార్కుల అభివృద్ధి వంటి పనులతో ప్రజలకు





మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పట్టణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పెద్దాపురం పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు జనసేన నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, పెద్దాపురం జనసేన పార్టీ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు మండల అధ్యక్షులు దాసు శివ బాబు జనసేన నాయకులు కొందరు వెంకటాచలం కటారి శ్రీను,లక్ష్మణ్ దివాకర్, బెందులూరి స్వామి, వృద్ధి సురేంద్ర చెన్నంవ్వెంకన్న బాబు, పెదిరెడ్ల కొండలరావు, పన్నీర్ వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తూతిక రాజు, అనివిల్లి శాస్త్రి, జిగిని రాజబాబు,జనసేన నాయకులు వాసంశెట్టి గంగ, కట్ట రాజబాబు, చింత శ్రీను, సంబంధిత అధికారులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## మీడియా హౌస్ ఆఫ్ కాకినాడ రూరల్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ రూరల్ అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మీడియా హౌస్ ఆఫ్ కాకినాడ రూరల్ ఎన్నికలు మంగళవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, అట్టహాసంగా జరిగాయి.స్థానిక పాత్రికేయుల సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని బ్యాలెట్, ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. పాత్రికేయుల సంక్షేమం,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.గౌరవ అధ్యక్షులుగా కె. దైవ (సిటీ న్యూస్),అధ్యక్షులుగా పైల శ్రీనివాసు (6 టీవీ),ప్రధాన కార్యదర్శిగా పి. త్రిమూర్తులు (హెచ్ఎంటీవీ),కోశాధికారిగా ఎం. సత్యనారాయణ (వార్త)ఉపాధ్యక్షులుగా వల్లూరి రవి (వైఎన్‌సీ), పి. శ్రీహరి (99 టీవీ),సహాయ కార్యదర్శులుగా కె. సుబ్రమణ్యం (ఎన్ఎస్ టీవీ), పి.రమేష్ బాబు (ఏసీటీ ఛానల్),గౌరవ సలహాదారులుగా దాసరి శ్రీనివాస్ (ఈవేళ), బొండాడ భాస్కర్ (టీవీ 7) ఎందుకయ్యారు.నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు తోటి జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.కాకినాడ రూరల్ పరిధిలోని జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

## కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007 భూముల వివాదంపై ఈటల రాజేందర్ సంఘీభావం...





**కూకట్ పల్లి, అక్టోబర్6(వార్తా ప్రభ)**కూకట్‌పల్లి ప్రాంతంలోని అత్యంత విలువైన భూములపై దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లోని 286 ఎకరాల భూమిపై భాగ్యనగర్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు, ఇతర పక్షాల మధ్య హక్కుల వివాదం కొనసాగుతోంది.1961లో మధ్యతరగతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన భాగ్యనగర్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఈ భూముల్లో ప్లాట్ల కోసం ఒప్పందాలు చేసుకోగా అనంతరం కోర్టు ప్రక్రియ ద్వారా 167 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరిగినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. మిగిలిన 119 ఎకరాలపై వివాదం కొనసాగుతోందని పేర్కొన్నారు.తమ స్థలాల్లో కొందరు జోక్యం చేసుకోవడంతో పాటు, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారిపై ఒత్తిళ్లు తీసుకువస్తున్నారని సొసైటీ సభ్యులు ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో స్పష్టమైన హక్కులు లేకుండానే ప్రహరీ నిర్మాణాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ దీక్ష చేపట్టారు.ఈ నేపథ్యంలో బాధితులు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని ఆశ్రయించగా వారి విజ్ఞప్తి మేరకు ఆయన వివాదాస్పద భూములను సందర్శించారు. సొసైటీ సభ్యులు బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బాధితులు నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సత్యాగ్రహ దీక్షలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొంటున్న బాధితులకు నేతలు నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని నాయకులు భరోసా ఇచ్చారు. భూముల విషయంలో న్యాయపరమైన అంశాలను పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి ప్రజల పక్షాన నిలబడతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వసంత్ నగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గురు ప్రసాద్ తో పాటు సొసైటీ సభ్యులు, బాధితులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12 వ వార్డులో అంగన్వాడీ ఉత్సవ్



**కాకినాడ, అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక 12వ వార్డులో మంగళవారం అంగన్వాడి ఉత్సవ్ నిర్వహించారు. సిడిపివో జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పోషకాహారం ప్రాధాన్యత, ముఖ్యంగా రోజువారి ఆహారంలో ప్రోటీన్ ఎంత శాతం తీసుకోవాలి అనే దానిపై తల్లులతో చర్చించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా టీడీపి రాష్ట్ర కార్యదర్శి తుమ్మల సునీత, 12వ వార్డు ఇన్చార్జ్ తుమ్మల రమేష్, ఏఎంసి డైరెక్టర్ కొండేటి గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, ఆశాలను సన్మానించారు.



ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలులో అంగన్వాడీ ఉత్సవం,సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పాటలు పాడుతున్న పోతురాజు శ్రీ స్నేహిత్ -వార్తా ప్రభ ప్రతినిధి **జి.కొండూరు**

# కార్మికుల సమస్యలను విస్మరిస్తే సహించేదిలేదు

**● గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుంది ● -సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ ● సమస్యలు పరిష్కరించాలని మైలవరంలో ఆశా కార్యకర్తల నిరసన... ● మైలవరం ఎమ్మెల్యే కార్యాలయం గేట్లకు వినతి పత్రం కట్టిన సిఐటియు నాయకులు,ఆశ కార్యకర్తలు**



**మైలవరం అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):**కార్మికుల సమస్యలను విస్మరిస్తే సహించేదిలేదని,కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం వహించిన గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ అన్నారు.ఆశ కార్యకర్త సమస్యలు పరిష్కరించా లని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేసే కార్యక్రమం మైలవరంలో వినూత్న రీతిలో సాగింది.స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ సుధాకర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి. జ్యోతి ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని కార్యాలయం ఎదుట నిరసన తెలిపా రు.ఎమ్మెల్యే కార్యాలయంలో ఎవరు లేకపోవడం తో సిఐటియు నాయకులు,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి కార్యాలయం గేట్లకు వినతిపత్రం కట్టి తమ నిరసన తెలియజే శారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు.కార్మికులకు వేతనాలు పెంచే పరిస్థితులు కనిపించడంలేద న్నారు.ఆకాశాన్ని అంటుతున్న ధరలు ఒకవైపు, చాలీచాలని వేతనాలు ఒకవైపు, దీంతో ఆశ కార్యకర్తలు కుటుంబాలు గడవటమే కష్టంగా మారిందన్నారు.ఆశ కార్యకర్తలకు పని భారం పెరుగుతుందని, కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే గేట్లకు వినతి పత్రాలు కట్టాల్సిన దుస్థితి వచ్చింది :సిహెచ్ సుధాకర్

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. సుధాకర్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తమ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్నారనీ,మైలవరంలో మాత్రం గేట్లకు వినతి పత్రాలు కట్టాల్సిన దుస్థితి రావడం బాధాకరం అన్నారు.ఈ పరిస్థితి చూస్తే మైలవరం నియోజకవర్గ పరిస్థితి ఎలా ఉందో ఆలోచించాలని అన్నారు. కార్మికులు ఆందోళన చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అక్టోబర్ 6వ తేదీ అందిస్తారన్న విషయం గత కొన్ని రోజులుగా దినపత్రికల ద్వారా వస్తోందని, ఈ విషయాన్ని కార్యాలయం ముఖ్యులకి తెలియజేసినప్పటికీ కనీసం పీఎ కూడా లేకుండా గేట్లు మూసుకొని ఉండటం దుర్మార్గమైన చర్యని అని సుధాకర్ అన్నారు.ఇలాగే కొనసాగితే మైలవరంలో కార్మికులు ,కర్షకులు, ప్రజలు కచ్చితంగా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్మికుల కష్టాలు వినలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే లు ఉంటే వీరు ఎవరి కోసం పని చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలని కోరారు.మైలవరం నియోజకవర్గంలో మరో వందకి పైగా ఆశా కార్యకర్తల పోస్టులు అవసరమని, తక్షణమే పోస్టులు భర్తీ చేయాలని, పోస్టుల భర్తీలో రాజకీయ జోక్యం ఉండకూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం పిహెచ్సీ ఆశా కార్యకర్తల నాయకురాలు జి.సంతోషం, ఇబ్రహీంపట్నం యుపిహెచ్సి లీడర్ సులోచన, ఇబ్రహీంపట్నం పిహెచ్సి నాయకురాలు నాగమణి, కొండపల్లి పిహెచ్సి నాయకురాలు ప్రశాంతి,యు పి హెచ్ సి నాయకురాలు ఉష, జి.కొండూరు పిహెచ్సి నాయకురాలు సునీత, రెడ్డిగూడెం పిహెచ్సి నాయకురాలు తిరుపతమ్మ,, చంద్రాల పిహెస్సి నాయకురాలు రమణ, వివిధ మండలాల నుంచి ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆశా కార్యకర్తల డిమాండ్స్:** కనీస వేతనాలు చెల్లించాలి.ఆశా వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలి.అన్ని రకాల సెలవులు ఇవ్వాలి(వారాంతపు సెలవు, నేషనల్ హాలిడేస్, పండుగ సెలవులు,క్యాజువల్ లీవ్, మెడికల్ లీవ్).దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలి.ఆశా ల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి.ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్స్ సంఖ్యను పెంచాలి.పిహెచ్ సి కి వెళ్లిన ప్రతి సందర్భంలో టిఎ, డిఎ లు ఇవ్వాలి.ఎన్ హెచ్ ఎం, హెచ్ ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టులు భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి. రూ.10 లక్షల ఇన్యూరెన్స్ సౌకర్యం కల్పించాలి.నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలి.గ్రాట్యుటీకి సీలింగ్ ఎత్తివేయాలి.కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలి.సమాన పనికి సమాన వేతనం,ఇతర సౌకర్యాలు కల్పించాలి.

# 'రియా" ఏఐ సేవలతో నియోజకవర్గానికే కేవీకే గర్వకారణం.

**"రియా" రైతు మిత్ర - వరి సలహా వాణి నూతన వ్యవసాయ ఆధారిత ఏఐ వాయిస్ ఏజెంట్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే.**



**ఘంటసాల: అవనిగడ్డ: అక్టోబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**"రియా" రైతు మిత్ర – వరి సలహా వాణి 'ఏఐ' అగ్రికల్చర్ అసిస్టెంట్ రూపకల్పన ద్వారా ఘంటసాల కేవీకే నియోజకవర్గానికే గర్వకారణంగా నిలిచిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో "రియా" రైతు మిత్ర – వరి సలహా వాణి నూతన వ్యవసాయ ఆధారిత ఏఐ వాయిస్ ఏజెంట్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ నూతన ఏఐ సేవలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీ ద్వారా వ్యవసాయ పరంగా రైతుల సందేహాల నివృత్తికి, సాంకేతిక సలహాలు, సూచనలు అందించేందుకు కృత్రిమ మేథ ద్వారా భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ అసిస్టెంట్ సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం కో–ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డీ.సుధారాణిని అభినందించారు. రైతులకు అధునాతన పరిజ్ఞానాన్ని అందుబాటులో తెచ్చి తెగుళ్ళ నివారణ, దిగుబడి పెంపు, నాణ్యమైన పంట ఉత్పత్తికి కీలక సహకారం అందిస్తున్న ఘంటసాల కేవీకే నిరంతర తపనతో తాజా ఎల్–నీనో నేపథ్యంలో రైతులకు విలువైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ అండగా నిలవటం అభినందనీయం అన్నారు. కేవీకే శాస్త్రవేత్తల బృందానికి నాయకత్వం వహిస్తున్న డాక్టర్ సుధారాణి మరో అడుగు ముందుకు వేసి భారతదేశంలోనే తొలి వరి వ్యవసాయ సమాచార ఆధారిత ఏఐ అసిస్టెంట్ సేవలను రైతులకు అందుబాటులోకి తేవడం ద్వారా తన అంకితభావాన్ని మరోసారి నిరూపించుకున్నారన్నారు. వరి సాగు చేసే రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు నేరుగా ఏఐ ద్వారా పొందేందుకు 'రియా' పేరుతో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐ సేవలకు శ్రీకారం చుట్టిన కేవీకే కో–ఆర్డినేటర్ సుధారాణిని ఘనంగా సత్కరించి అభినందించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల కో–ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డీ.సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త హరి సత్యనారాయణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విశాలక్ష్మి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఏఓ డీ.అనూష, , కేవీకే శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్లు వ్యక్తిగత విమర్శలు చేయిండం

# దుర్మార్గం - కామరాజ్ హరీష్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 6 :(వార్త ప్రభ ప్రతినిధి)**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన శాంతియుత పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్రంగా ఖండిచారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సింబల్‌పై ప్రజల ఓట్లతో గెలిచిన మాజీ కార్పొరేటర్లు నేడు అదే పార్టీ నాయకులపై,ముఖ్యంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు గారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం విచారకరం అని అన్నారు .ప్రజలు ఇచ్చిన పదవి,గుర్తింపు వైఎస్సార్‌సీపీ వల్లే వచ్చిందనే విషయాన్ని వారు మరచిపోకూడదన్నారు.ప్రజా సమస్యలపై పర్యటిస్తున్న నాయకులను అడ్డుకోవడం చేతకాక వ్యక్తిగత ఆరోపణలు,అవాకులు--చవాకులు పేలడం ద్వారా అసలు సమస్యలను పక్కదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పకుండా. ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నమే అని అన్నారు.వెలంపల్లి శ్రీనివాసరావు గారు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు.ఆయన ప్రజా పర్యటనలకు వస్తున్న స్పందనను చూసి భయపడే వారు అడ్డంకులు సృష్టించడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితువు పలికారు.వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను, నాయకులను అడ్డుకున్నంత మాత్రాన ప్రజల గొంతును అడ్డుకోలేరన్నారు .వ్యక్తిగత విమర్శలు చేసినంత మాత్రాన ప్రజా సమస్యలు కనుమరుగుకావన్నారు.ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వైఎస్సార్‌సీపీ బాధ్యతగా కొనసాగుతుందన్నారు.వైఎస్సార్‌సీపీ సింబల్‌పై గెలిచి పదవులు అనుభవించిన వారు పార్టీ నాయకత్వంపై విమర్శలు చేసే ముందు తమ రాజకీయ ప్రస్థానాన్ని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు.. సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు.శాంతియుత పర్యటనలను అడ్డుకోవడం,వ్యక్తిగత విమర్శలకు దిగడం మానుకోవాలని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోందన్నారు.

# జిల్లా ఎస్సీ ,ఎస్టీ పరిరక్షణ మండలి అధ్యక్షులుగా బట్టపర్తి రాజు నియమాకం



**జి కొండూరు:అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా, ఎస్సీ ,ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి అధ్యక్షులుగా జి.కొండూరు గ్రామానికి చెందిన బట్టపర్తి రాజు నియమితులయ్యారు.ఈ మేరకు ఆ సంస్థ ఏపి రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ,ఎస్టీ పరిరక్షణ మండలిఅధ్యక్షులుగా నియమితులైన బట్ట రాజు గతం లో జి.కొండూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరీ కమిటీ సభ్యులుగా కూడా పనిచేశారు.జిల్లాలో ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు సంబంధించిన హక్కులు ,పరిరక్షణ వారి సమస్యలపై పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని రాజు తెలిపారు.తనపై ఎంతో నమ్మకంతో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావుకు బట్టపర్తి రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పౌష్టికాహారం మాసోత్సవం సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం



**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 6( వార్త ప్రభ )** చిల్లకల్లు ప్రాజెక్ట్ పరిధిలోని పెనుగంచిప్రోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం. 12 నందు పౌష్టికహర మాసోత్సవం సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ సరళ మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లులకు వారు తీసుకోవలసిన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం కాక అదనపు ఆహారాన్ని చిరుధాన్యాలు ఆకుకూరలు గుడ్లు పాలు రాగిజావ తీసుకోవాలని వివరిస్తూ ప్రీ స్కూల్ పిల్లల యొక్క తల్లులకు ప్రీ ప్రైమరీ స్కూల్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఇందులో భాగంగా భేటీ బచావో భేటీ పడవో గురించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మరియు ప్రధానమంత్రి మాతృ వంజన యోజన పథకం గురించి మిషన్ వాత్సల్య గురించి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు, ఏఎన్ఎం కి, గర్భిణీ స్త్రీలకు వాళ్ళ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.సి.డి.పి.ఓ సరళ , గర్భిణీ స్త్రీలు,బాలింతలు, తల్లులు ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు..

## పోషకాహారంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**-మైలవరం ప్రాజెక్ట్ సిడిపివో కె.పుష్పలత**

**జి.కొండూరు లో మండల లెవల్ "పోషణ మాసం"**

**అంగన్ వాడీ టీచర్లను ఘనంగా సన్మానించిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొల్లి**





జి.కొండూరు:**అక్టోబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోషకాహారంతో ఆరోగ్యకరమైన భవిష్యత్ ఉంటుందని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపివొ కె.పుష్పలత అన్నారు. అంగన్వాడీ ఉత్సవం, సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలులో మంగళవారం జాతీయ పోషణ మాసం కార్యక్రమం జరిగింది. జి.కొండూరు సెక్టార్ సూపర్వైజర్ డి.జోజి కటాక్షం, వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ ఆధ్వర్యంలో జరిగిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపివొ పుష్పలత, బిజెపి విభాగం కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని,స్థానిక కూటమి నాయకు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా సిడిపివొ పుష్పలత పోషకాహార వైవిధ్యం,అంగన్వాడీ ప్రీస్కూల్ పిల్లలకు వేడివేడి భోజనం, కమ్యూనిటీ భాగస్వామ్యం,పోషణ మరియు పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు అవగాహన కల్పించారు.సూపర్వైజర్లు జోజి కటాక్షం,అన్నమ్మ ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన గురించి అవగాహన కల్పించారు.అంగన్వాడీ ఉత్సవంలో భాగంగా అంగన్వాడీలు అందించే వివిధ సేవలను గురించి తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ చిన్నారులు ప్రదర్శించిన ప్రీ స్కూల్ కార్యక్రమాలు,అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్ ఆకట్టుకున్నా యి.

**అంగన్వాడీటీచర్లకు ఘన సన్మానం:** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు జి.కొండూరు వెలగలేరు సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు అందరిని కూటమి నాయకు లతో కలిసి ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) తదితరులు పాల్గొన్నా రు.

## ఎస్ ఐ ఆర్ అక్రమాలపై వజ్రేష్ యాదవ్ సమరశంఖం

**జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం.. ఓటర్ల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్, అఖిలపక్షం భారీ నిరసన**



**జవహర్ నగర్, అక్టోబర్ 6(వార్తా ప్రభ):**ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా కలెక్టరేట్ వద్ద మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిరసనలో భాగంగా ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం లోకల్ బాడీస్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కూటమి నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం, సీపీఐ మాస్ లైన్ సదానందం, టీజేఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, సమాజ్వాదీ పార్టీ నాయకులు రవి కుమార్, మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ రామ కాంత్ రెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. "ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును కూడా తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ అనుమతించదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను చేర్చడం వంటి అవకతవకలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరిగిన ప్రతి అవకతవకను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుంది. ఓటర్ల హక్కులను కాపాడేందుకు అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతాం" అని అన్నారు